TGTEL/25/A3750


... నిజమే ...

# నిజాయితీ

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య సంపుటి 1 సంచిక 27 ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . శనివారం 13 డిసెంబర్ 2025 వెల 4:00

"నిజాయితీ" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.



## నేడే మెస్సీ మేనియా, రేవంత్ మ్యాచ్





హైదరాబాద్, డిసెంబర్ 12 (నిజాయితీ) : నేటి శనివారం హైదరాబాద్‌లో మెస్సీ మేనియా కనిపిస్తోంది. ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు రేపు (శనివారం) ఉప్పల్ స్టేడియంలో సీఎం రేవంత్‌తో కలిసి మ్యాచ్ ఆడనున్నారు. రాత్రి 7 నుయిచి 9 వరకు ఉప్పల్ స్టేడియయిలో 'మెస్సీ మాయ' అలరించనుంది. తొలుత సెలబ్రిటీలుతో ఎగ్జిబిషున్ మ్యాచ్ నిర్వహిస్తారు. ఒక జట్టుకు రేవయిత్‌రెడ్డి..మరో జట్టుకు మొస్సీ సారథ్యం వహిస్తారు. అనంతరం యువ ప్రతిభావంతులతో మొస్సీ మాస్టర్ క్లాస్ కార్యక్రమం ఉంటుయిది. ఆ తర్వాత పెనాల్టీ షూటౌట్ నిర్వహిస్తారు. చివరగా మ్యూజికల్ కాన్సర్ట్ జరుగుతుంది.


హైదరాబాద్ గరంలో ఫుట్ బాల్ దిగ్గజం మెస్సీ పర్యటన వేళ పండుగ వాతావరణం కనిపిస్తోంది. హైదరాబాద్ కేంద్రంగా మెస్సీ ఫుట్ బాల్ ఆడనున్నారు . ఇందుకు ఉప్పల్ స్టేడియం వేదిక కానుంది. క్రీడాకారుడు లియోనల్ మెస్సీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇమేజ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి మ్యాచ్ ఆడనుండటం ఈ పర్యటనలోనే హైలైట్‌గా భావిస్తున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు ఉప్పల్ స్టేడియంలో భద్రతా ఏర్పాట్లను డీజీపీ గురువారం పర్యవేక్షించారు. ప్రేక్షకులు ఎలాంటి నిబంధనలు పాటించాలి, భద్రతా నియమాల గురించి మెట్రోరైళ్లు, ప్రధాన కూడళ్లలో బోర్డులతో ప్రచారం చేయాలని సూచించారు. ట్రాఫిక్ మళ్లింపు వివరాలు ముందే ప్రచారం చేయాలన్నారు.

23 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్టేడియంను భద్రతా అవసరాల రీత్యా నాలుగు సెక్టార్లుగా విభజించాలని చెప్పారు. 39 వేల మంది సామర్థ్యానికి అనుగుణంగా ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈనెల 13వ తేదీ సాయంత్రం 4 గంటలకు మెస్సీ శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి బయలుదేరి నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. ఆతర్వాత ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో పాల్గొననున్నారు. ఒక్క ఉప్పల్ స్టేడియంలోనే రాచకొండ పోలీసులు సుమారు 2 వేల మందితో బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. వీరికి అదనంగా స్టేడియం లోపల 1000 మంది వాలంటీర్లు విధుల్లో ఉండనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలు ఇప్పటికే ఖరారు అయ్యాయి. 13వ తేదీ రాత్రికి ఫలక్ నుమా ప్యాలెస్‌లో మెస్సీ బస చేస్తారు.

స్టేడియంలో జరిగే మ్యాచ్‌కు టికెట్‌లు, పాస్‌లు ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా మెస్సీ సాకర్ ఫ్యాన్స్‌ను అలరించనున్నాడు. మెస్సీతో ప్రత్యేకంగా ఫొటో దిగాలనుకునే వారు రూ. 10లక్షలు చెల్లించి అవకాశాన్ని సొంతం చేసుకోవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇందుకోసం 100 ప్రత్యేకమైన స్లాట్‌లను ఏర్పాటు చేశారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే సాకర్ మ్యాచ్‌లో సహచర ప్లేయర్లు రోడ్రిగో డీ పాల్, లూయిస్ సురెజ్‌తో కలిసి మెస్సీ బరిలో దిగనున్నాడు. 20 నిమిషాలు జరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో సింగరేణి ఆర్‌ఆర్-9 టీమ్, మెస్సీ ఆల్‌స్టార్స్ తలపడనున్నాయి. షూటౌట్ సెగ్మెంట్‌లో పిల్లలకు మెస్సీ మెళకువలు నేర్పించనున్నాడు. ఉప్పల్ స్టేడియంలో మ్యూజికల్ కన్సర్ట్ ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. రాత్రికి హైదరాబాద్‌లో బస చేసే మెస్సీ..ఆదివారం ముంబైకి బయల్దేరి వెళ్లనున్నాడు.

- **షూటౌట్ సెగ్మెంట్‌లో పిల్లలకు మెస్సీ మెళకువలు నేర్పించనున్నాడు.**
- **మెస్సీతో ప్రత్యేకంగా ఫొటో దిగాలనుకునే వారు రూ.10 లక్షలు చెల్లించి అవకాశాన్ని సొంతం చేసుకోవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు.**
- **ఒక్క ఉప్పల్ స్టేడియంలోనే రాచకొండ పోలీసులు సుమారు 2 వేల మంది బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.**

## 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణా పోటీలో గెలిస్తే లక్షల బహుమతులు!



హైదరాబాద్, డిసెంబర్ 12 (నిజాయితీ) : తెలంగాణ రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా చేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మరొక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించింది. టూరిజం శాఖ 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ పేరుతో పర్యాటక ప్రియులకు ఒక అద్భుతమైన అవకాశాన్ని ఇస్తుంది. ఈ వినూత్న కార్యక్రమంలో తెలంగాణ లోని అద్భుత పర్యాటక ప్రాంతాలను, ఇంతవరకు ఎవరు కనుగొనని అందాలను, ఆకర్షణీయమైన ప్రదేశాలను ప్రజలకు చూపించనుంది.

పర్యాటక ప్రాంతాల పోటీ.. వారికి బహుమతులు వారాంతంలో విహారానికి వెళ్లడానికి అనువైన ప్రత్యేక గమ్యస్థానాన్ని ప్రజలకు పరిచయం చేయాలి అన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ పోటీ ద్వారా ఎవరైతే అద్భుతమైన, ఇప్పటివరకు ఎవరికీ తెలియని పర్యాటక ప్రదేశాలను ఫోటోలు, వీడియోలు, కథనాల రూపంలో సోషల్ మీడియాలో పంచుకుంటారో వారికి అద్భుతమైన బహుమతులను ఇవ్వడానికి నిర్ణయించింది.

చెయ్యాల్సింది ఇదే ఇప్పటివరకు జనాలకు తెలియని రాష్ట్రంలోని 100 ప్రత్యేక వీకెండ్ డెస్టినేషన్ లను సందర్శించి ఆ వీడియోలను, ఫోటోలను, కథనాలను సోషల్ మీడియాలో పంచుకొని ఆ ప్రదేశం యొక్క ప్రత్యేకతను, ప్రకృతి సౌందర్యాన్ని, చారిత్రక ప్రాధాన్యతను, స్థానిక సంస్కృతి, ఆహారపు అభిరుచి వంటి అనేక అంశాలను ప్రదర్శించేలా కంటెంట్ రూపొందించాలి. పర్యాటక శాఖ ఏర్పాటు చేసిన నిపుణుల బృందం ఇందులో ఉత్తమ ఎంట్రీలను ఎంపిక చేసి విజేతలను ప్రకటిస్తుంది. లక్షల రూపాయల నగదు బహుమతులు ఇక ఈ పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతిగా 50వేల రూపాయలు రెండవ బహుమతిగా 30 వేల రూపాయలు, మూడో బహుమతిగా 20వేల రూపాయలు ఇస్తారు. మరో 10 కన్సోలేషన్ బహుమతులు కూడా అందిస్తారు. రాష్ట్ర పర్యాటకాన్ని ప్రపంచానికి పరిచయం చేసే సృజనాత్మక కంటెంట్ కు గుర్తింపు లభించడంతోపాటు, పర్యాటక రాయబారులు గా మారే అవకాశం వస్తుంది. పర్యాటక రంగం పైన ప్రధానంగా ఫోకస్ చేసే యువతకు ఇది ఒక పెద్ద వేదికగా నిలుస్తుంది.

ఈ పోటీతో బెనిఫిట్ ఇదే ఇక ఈ పోటీ ద్వారా ఇప్పటివరకు ప్రజలు పెద్దగా గుర్తించని పర్యాటక ప్రదేశాలను తెలుసుకోగలుగుతారు. ఆయా ప్రాంతాలకు వెళ్లి చూసే ఆలోచనలు చేస్తారు. రాష్ట్ర పర్యాటక రంగానికి కూడా 100 వీకెండ్ వండర్స్ ఆఫ్ తెలంగాణ కొత్త ఉత్సాహాన్ని ఇస్తుంది. కొత్త ప్రాంతాలను తెలుసుకోవడంతో పాటు వాటి అభివృద్ధికి, ఆయా ప్రాంతాలలో స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదం చేయడానికి పర్యాటక రంగానికి అవకాశం ఇస్తుంది.

### తెలంగాణలో మరో గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్

## 16 మంది విద్యార్థులకు అస్వస్థత



- **విద్యార్థులను కింగ్ కోఠి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పాఠశాల సిబ్బంది**
- **మైనారిటీ సంక్షేమ శాఖ మరియు జిహెచ్‌ఎంపి ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు విచారణ ప్రారంభించారు.**
- **వైద్యుల ప్రకారం, విద్యార్థులందరి పరిస్థితి నియంత్రణలో ఉంది, ఎవరూ ప్రమాదకర స్థితిలో లేరు.**

హైదరాబాద్, డిసెంబర్ 12 (నిజాయితీ) : తెలంగాణలో మరో గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ 16 మంది విద్యార్థులకు అస్వస్థత హైదరాబాద్ - బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాలలో రాత్రి భోజనం చేసిన అనంతరం తీవ్ర అస్వస్థతకు గురైన 16 మంది విద్యార్థులు వాంతులు, విరోచనాలతో అవస్థ పడుతున్న విద్యార్థులను కింగ్ కోఠి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పాఠశాల సిబ్బంది

తెలంగాణలోని బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాలలో జరిగిన దురదృష్టకరమైన ఫుడ్ పాయిజనింగ్ ఘటన గురించి సమాచారం అందించినందుకు ధన్యవాదాలు. రాత్రి భోజనం తర్వాత 16 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, వాంతులు, విరోచనాలతో బాధపడుతున్న వారిని కింగ్ కోఠి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని మీరు పేర్కొన్నారు.

ఈ విషయంలో తాజా సమాచారం, బాధితుల ప్రస్తుత పరిస్థితి లేదా ఈ సంఘటనపై అధికారులు తీసుకున్న చర్యల వంటి మరింత సమాచారం మీకు కావాలంటే, దయచేసి అడగండి. నేను మీకు సహాయం చేయడానికి ప్రయత్నిస్తాను.

తెలంగాణలోని బాగ్ లింగంపల్లి మైనారిటీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్‌కు గురైన 16 మంది విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది.

చికిత్స మరియు పరిస్థితి: విద్యార్థులు హైదరాబాద్‌లోని కింగ్ కోఠి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్యుల ప్రకారం, విద్యార్థులందరి పరిస్థితి నియంత్రణలో ఉంది, ఎవరూ ప్రమాదకర స్థితిలో లేరు. వారికి డీహైడ్రేషన్ (నిర్జలీకరణం) కోసం చికిత్స అందించారు.


విచారణ: ఆహార కలుషితానికి గల ఖచ్చితమైన కారణాన్ని తెలుసుకోవడానికి పాఠశాల, మైనారిటీ సంక్షేమ శాఖ మరియు జిహెచ్‌ఎంపి ఫుడ్ సేఫ్టీ విభాగం అధికారులు విచారణ ప్రారంభించారు.

ముందు జాగ్రత్త: ఈ సంఘటనపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు మరియు అధికారులు తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు, మరియు విద్యార్థులందరూ కోలుకుంటున్నారు.

### మరో వివాదంలో కొండా కపుల్..

## కత్తితో బెదిరించారని

### ప్రధాన అనుచరుడిపై కేసు!



హైదరాబాద్, డిసెంబర్ 12 (నిజాయితీ) : తెలంగాణ రాజకీయాలలో వివాదాలకు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న కొండా కపుల్ పేరు మరోమారు తాజాగా చర్చనీయాంశంగా మారింది. ఇటీవల కొండ అనుచరుడిగా పేరొందిన నవీన్ రాజ్ మరియు అతని అనుచరుల పైన కేసు నమోదయింది. గతంలో కొండా సురేఖ అనుచరుడు గోపాల నవీన్ రాజ్‌కు గన్మెన్లను తొలగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2024 అక్టోబర్‌లో, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది,

డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాజిద్ పైన కొండా అనుచరుడి దాడి ఇది రాజకీయ వర్గాలలో చర్చనీయాంశమైంది. ఇక ప్రస్తుతం తాజాగా కొండా అనుచరుడిగా చెప్పే గోపాల నవీన్ రాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడిని కత్తితో బెదిరించి దాడి చేశారని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 25వ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాజిద్ పైన నవీన్ రాజ్ అతని అనుచరులు దాడికి పాల్పడినట్టు అతను తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.. కేసు నమోదు నవీన్ రాజ్ తీరు పైన వాట్సప్ గ్రూపులో ఆడియోలు పెట్టినందుకు తనను లక్ష్యంగా చేసుకొని నవీన్ రాజు అతని అనుచరులు కత్తితో బెదిరించారని, దాడి చేశారని పేర్కొన్నారు. తనకు వాళ్లతో ప్రాణహాని ఉందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో అనుచరుల ప్రవర్తనపై వచ్చిన ఫిర్యాదును తీసుకున్న ఇంతేజార్‌గంజ్ పోలీస్ స్టేషన్, ఘటనపై బీఎన్ఎస్ సెక్షన్లు 118, 296, 351 కింద కేసు నమోదు చేసింది. కొండా దంపతుల అనుచరుల ప్రవర్తనపై చర్చ బాధితుడు సాజిద్, ప్రధాన బాధ్యుడిగా నవీన్ రాజ్‌పైనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన వెలుగులోకి రావడంతో కొండా దంపతుల రాజకీయ జీవితం మరోమారు చర్చనీయాంశమైంది. కొండా దంపతులు మాత్రమే కాక వారి అనుచరుల ప్రవర్తన కూడా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో హాట్ టాపిక్ గా మారింది. స్థానికంగా కొండా అనుచరులుగా భావిస్తున్న చాలామంది నియోజకవర్గంలో ఇదే తీరుతో వ్యవహరిస్తుండడం పట్ల తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది .

కాంగ్రెస్ లో కుమ్ములాట.. నవీన్ రాజ్ పై కేసుతో కొత్త రగడ కొండా దంపతులు మాత్రమే కాదు, కొండ అనుచర గణం కూడా కాంట్రవర్సీ లకు కేరాఫ్ అడ్రస్ అన్నట్టుగా మారుతుండటం ప్రధానంగా కనిపిస్తుంది.కాంగ్రెస్ అంతర్గత వర్గాల్లోనూ ఈ ఘటన పెద్ద చర్చనీయాంశమైంది. ఒకే పార్టీలోని నేతల మధ్య ఘర్షణలు చోటుచేసుకోవడం, ఫిర్యాదులు పోలీసుల వరకు వెళ్లడం పార్టీ బలహీనతలను బయటపెడుతోందని పలువురు నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నవీన్ రాజ్ అనుచరులపై కేసులు నమోదవడంతో ఈ వివాదం ఇంకా ఎటు దారి తీస్తుందో చూడాల్సి ఉంది.

శనివారం,
డిసెంబర్ 13, 2025
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితి
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



## కొత్తపల్లి సర్పంచ్‌కి శుభాకాంక్షలు తెలిపిన ప్లంబర్ జగదీష్ ముదిరాజ్



**గద్వాల, డిసెంబర్ 12 (నిజాయితి) :** జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం, కొత్తపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో గ్రామ సర్పంచ్‌గా 296 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందిన ఎ.సుజాత ఆంజనేయులు ముదిరాజ్‌కి జోగులాంబ గద్వాల్ తెలుగు ముదిరాజ్ మత్స్యకారుల సంఘం, గద్వాల్ పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి ప్లంబర్ జగదీష్ ముదిరాజ్ పుష్పగుచ్ఛం అందజేసి, స్వీట్ తినిపించి, గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాట్టికోళ్ల రంజిత్, మాన్‌దొడ్డి మధు, టిఎంఆర్ రఘు, నాగేంద్రబాబు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్వగ్రామంలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 12 (నిజాయితి) :** రెండో విడత సర్పంచ్ ఎన్నికలలో భాగంగా నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి శుక్రవారం వారి స్వంత గ్రామమైన తూడుకుర్తిలో రెండవ విడత ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి శ్రీమతి సత్తవరం లక్ష్మీ కరుణాకర్ రెడ్డిని మరియు వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని గ్రామ ప్రజలను కోరడం జరిగింది. ఎమ్మెల్యే వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

## క్రిస్మస్ వేడుకలకై ఎమ్మెల్యేకు ఆహ్వానం

**మహబూబ్ నగర్, డిసెంబర్ 12 (నిజాయితి) :** మహబూబ్ నగర్ నగరంలోని కలవరీ ఎంబి చర్చిలో ఈ నెల 16వ తేదీన జరగనున్న క్రిస్మస్ సెలబ్రేషన్స్ వేడుకలకు గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఆహ్వాన సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే గారిని క్యాంపు కార్యాలయంలో గారిని మర్యాదపూర్వకంగా కలిసి, క్రిస్మస్ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సంఘం ప్రతినిధులతో మాట్లాడుతూ క్రిస్మస్ సందేశం శాంతి, ప్రేమ, సేవలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇటువంటి వేడుకలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని బలపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెవ. ఎస్. వరప్రసాద్, బి. ఐ. జాకాబ్, టి. ఎ. స్టెఫెన్, జె. ఐ. డేవిడ్, చిన్న రాజు తదితరులు పాల్గొన్నారు.



## సైబర్ నేరాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించాలి

### - ఎస్బిఐ చీఫ్ మేనేజర్ రాకేష్ వర్మ

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 12 (నిజాయితి) :** సైబర్ నేరాలపై ఎస్‌బిఐ ఖాతాదారులకు అవగాహన కల్పించాలని ఎస్బిఐ చీఫ్ మేనేజర్ రాకేష్ వర్మ ఎస్‌బిఐ సిబ్బందికి సూచన చేశారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్‌లో సిబ్బందికి సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రోజురోజుకూ సైబర్ నేరాల బారిన పడుతున్న ఖాతాదారుల సంఖ్య పెరుగుతోందని రాకేష్ వర్మ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భాల్లో బ్యాంకు సిబ్బంది ముందువరుసలో ఉండి ఖాతాదారులకు మార్గదర్శనం చేయాలని ఆయన సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫిర్యాదు చేసే విధానం గురించి వివరించాలని మరియు మొదటగా బాధితులు ఫ్రంట్‌లైన్ సిబ్బందినే సంప్రదిస్తారువారికి వెంటనే సహాయం చేసేలా సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్ల కొత్త కొత్త పద్ధతులను గుర్తించేలా సిబ్బంది అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్ నరేష్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ లీలావతి, అసోసియేట్స్ దినేష్, భాగ్యలక్ష్మి, అంజలి, షేక్ షర్ఫి, మాధవరావు, వర్షిణి, నవ కిషోర్ రెడ్డి, మాధురి, నికిత, సర్వీస్ మేనేజర్ రమేష్ బాబు, క్యాష్ ఆఫీసర్ శరత్ బాబు, మెస్సెంజర్ వెంకట్రావు, కృష్ణ, ఎస్‌ఎంఈ మేనేజర్ జగదీష్, కస్టమర్ సపోర్ట్ ఆఫీసర్ శ్రీకాంత్, ప్రొబేషనరీ ఆఫీసర్ నిధి కుమారి, సౌరబ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎమ్మెల్సీ కూచుకుళ్ల జన్మదిన వేడుకలు





**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 12 (నిజాయితి) :** ఉమ్మడి మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలను నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నాలుగు దశాబ్దాల నుంచి మచ్చలేని నాయకుడిగా రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్న నిరాడంబర నిస్వార్థ, నిష్పక్షపాత ధోరణి కలిగిన ఏకైక వ్యక్తిగా పేరుగాంచిన దామోదర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు జనరల్ ఆసుపత్రిలోని రోగులకు పండ్లను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిండెంట్ డా.రోహిత్, నారాయణ, పార్వతమ్మ, శ్రీనివాసరావు, బక్కాచారి, ఎల్లేష్, బాలు, శివరాం, రాము తదితరులు పాల్గొన్నారు. జక్క రాజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా భారీ సైజ్ చేసి పరస్పరం పంచుకున్నారు.



## దినేష్ సాగర్‌ను పరామర్శించిన ముదిరాజ్ సంఘంనాయకులు



**షాద్‌నగర్, డిసెంబర్ 12 (నిజాయితి) :** పెద్దరికం పక్కనపెట్టి అమానుషంగా దాడులు చేస్తూ కులం పేరుతో దూషించి హింసించడం ఇంత మాత్రం తగదని ఇది చాలా అమానుషమని ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అందే బాబయ్య, షాద్ నగర్ తాలూకా అధ్యక్షులు మంగ వెంకటేశం ముదిరాజ్ లు అన్నారు. శుక్రవారం షాద్ నగర్ బిఆర్ఎస్ నాయకుడు దినేష్ సాగర్ ను షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దలు పరామర్శించారు. కేశంపేట మండలం ఎక్లాస్ ఖాన్ పేటలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కుమారులు రవి యాదవ్, మురళి యాదవ్ తదితర అనుచరుల దాడి సమాచారం తెలుసుకున్న ముదిరాజ్ సంఘం నాయకులు ఈ సంఘటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా ముజర సంఘం పెద్దలు పద్మ కృష్ణయ్య, ముదిరాజ్ తెలంగాణ ఉద్యమకారుడు మేకల వెంకటేష్, ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు శ్రీధర్ వర్మ, ముదిరాజ్ అశోక్, ముదిరాజ్ పిట్టల అంజయ్య, ముదిరాజ్ కొండ యాదయ్య, ముదిరాజ్ జంగయ్య, ముదిరాజ్ శేఖర్, ముదిరాజ్ కిరణ్ ప్రసాద్, బాలరాజు, సంఘం సభ్యులు తదితరులు దినేష్ సాగర్ ను ఆయన స్వగృహంలో పరామర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ దాడులను ప్రజలు గమనిస్తున్నారని వారు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులను తీవ్రంగా ముదిరాజ్ సంఘం ఖండిస్తుందని అన్నారు. న్యాయ పోరాటంతోనే సరైన సమాధానం చెబుతామని వారు తెలిపారు. ముదిరాజ్ కులం పేరిట దూషించారని ఇది సరైన పద్ధతి కాదని వారు హితవు పలికారు. పార్టీలకు అతీతంగా ముదిరాజులు అంతా ఏకం కావాలని ఈ సంఘటనను రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించేలా చేయాలని వారు పిలుపునిచ్చారు. బీసీ సంఘాలు సైతం ముక్తకంఠంతో దీనిని ఖండించాలని వారు పిలుపునిచ్చారు. కులం పేరుతో దూషించడం పట్ల మర్యాద దక్కదని వారు హెచ్చరించారు.

### క్షయ వ్యాధి నిర్ధారణ యూనిట్లో

## మొబైల్ ఎక్స్‌రే ఏర్పాటు.

### జిల్లా క్షయ వ్యాధి నిర్ధారణ అధికారి డాక్టర్ రఫిక్.

**నాగర్‌కర్నూల్, డిసెంబర్ 12 (నిజాయితి) :** ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్లో భాగంగా నాగర్‌కర్నూలు జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలించడం కోసం మొబైల్ ఎక్స్‌రే యూనిట్ను శుక్రవారం నాడు జిల్లా అధికారులు ఇన్స్టాలేషన్ చేయించారు. జిల్లాలో క్షయ వ్యాధిని పారద్రోలడానికి వనరులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమకూరుస్తున్నాయి. ఎక్స్‌రే దీనిలో భాగంగా ప్రతి ఒక్కరికి తెమడ పరీక్షతోపాటు ఎక్స్‌రే ద్వారా వ్యాధిని గుర్తించాలని సంకల్పంతో మొబైల్ మంజూరు చేయించారు. దీనిలో భాగంగా జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన అధికారి డాక్టర్ రఫిక్, డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ శ్రీఘన, టెక్నికల్ ఇంజనీర్ సచిన్ పరాశర్ హాజరయ్యారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఉన్న సిబినాట్ ఉన్న 22 లక్షల విలువచేసే ఈ మొబైల్ ఎక్స్‌రే మిషను సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి అది పని చేయడానికి వీలుగా టెక్నికల్ ఇంజనీర్ వాడుకలోకి తెచ్చారు.వివిధ గ్రామాలలో జరిగే టీబి వ్యాధి గుర్తింపు శిబిరాలకు తీసుకువెళ్లి వ్యాధి అనుమానితులందరికీ అవసరం ఉంది. జిల్లాలో టీబీ వ్యాధి నిర్మూలన కోసం క్యాంపులు ఏర్పాటుచేసి ఎక్సరేళ్ళు ఎక్స్‌రే తీయించాలని ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఫీక్ టీబీ ఉద్యోగులకు సూచించారు. చేతితో పట్టుకెళ్లే మొబైల్ ఎక్స్‌రే సాధనం ద్వారా అందరికీ పరీక్షలు జరగాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి టీబీ మందులు అందజేసినట్లైతే వారికి తగ్గడంతో పాటు వారి నుండి ఇతరులకు టీవీ వ్యాధి సోకే అవకాశాలు ఉండవని ఆయన సూచించారు. ప్రభుత్వము 22 లక్షల విలువచేసే పరిజ్ఞానంతో ఉన్న ఎక్స్‌రే మిషన్ను జిల్లాలో అన్ని గ్రామాలకు అవకాశం ఇవ్వాలని పిఓ సూచించారు. ప్రధానమంత్రి టీబి ముక్తభారత్ అభియాన్ లో భాగంగా దేశంలో 2025 చివరి నాటికి టీబీ రహిత భారత దేశంగా తీర్చి దిద్దడానికి ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయాలని డాక్టర్ శ్రీఘన సూచించారు. సాంకేతిక ఇంజనీర్ సచిన్ పరాషర్ పరికరము ఉపయోగించే విధానము గురించి రేడియోగ్రాఫర్లకు, టీబి సూపర్వైజర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు శ్రీనివాసులు, ఆరిఫ్, శరత్ బాబు, ముక్తార్, రాజ్ కుమార్, గౌరీ కుమార్,సత్యారెడ్డి, రామచంద్ర జి, శోభారాణిలు పాల్గొన్నారు.



# నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబెర్స్‌ను సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన.. మాజీ జడ్పీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి



**గద్వాల, డిసెంబర్ 12 (నిజాయితి) :** ఈరోజు జోగులాంబ గద్వాల నియోజకవర్గం గద్వాల్ మండల కేంద్రంలో పూడూరు ఎర్రవల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్పర్సన్ శ్రీమతి. సరితా తిరుపతయ్య గారు గారు బలపరిచిన సర్పంచ్ వాసుల మంజుల, ఉప సర్పంచ్ గొంగల్లా శారద, వార్డు మెంబర్లు మాధవి, శారద, రోజమ్మ, జయన్న, సంధ్య, పరశురాముడు, రంగస్వామి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలుపొంది నందున గద్వాల్ మండలం సరిత అమ్మ క్యాంప్ కార్యాలయం నందు సర్పంచ్,వార్డు మెంబెర్స్ ను శాలువాతో సన్మానించించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ... నా పై నమ్మకం ఉంచి నన్ను ఆయన ఆశీర్వదించడం, ప్రజలు అభివృద్ధి కోసం సర్పంచ్ గా అవకాశం ఇచ్చినందుకు నా గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరితా తిరుపతయ్య గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి అబ్బ శీరీష కరుణాకర్‌కు మద్దతుగా
# ఎమ్మెల్సీ తీన్‌మార్ మల్లన్న ప్రచారం



**బిజినేపల్లి, డిసెంబర్ 12 (నిజాయితి) :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా, బిజినపల్లి మండలం, వట్టెం గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి అబ్బ శీరీష కరుణాకర్‌కు మద్దతుగా ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న, పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్

ఈ కార్యక్రమంలో క్రమశిక్షణ కమిటీ చైర్మన్ శ్రీ బందారపు నర్సయ్య గారు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు శ్రీ బొడ్డుపల్లి చంద్రశేఖర్ గారు,టిఆర్పి నాయకులు శ్రీ పాకాల నర్సింహ్మా గారు మరియు నాయకులు, , వట్టెం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అంబరాన్నంటిన గెలుపు సంబరాలు 3వ వార్డు మెంబర్‌కు అత్యంత మెజార్టీ కొనసాగుతున్న కొమ్ము శ్రీను హవా




**తెల్కపల్లి, డిసెంబర్ 12 (నిజాయితి) :** నాగర్‌కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండల కేంద్రంలోని 3వ వార్డులో బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిగా బరిలీ దిగిన కొమ్ము శ్రీను నామినేషన్ వేసింది మొదలు వార్డులోని చిన్నలు పెద్దలు యువకులు, మహిళలు 24 గంటలు అత్యంత ఉత్సాహంగా కొమ్ము శ్రీను గుర్తు గౌను ప్లకార్డులు ఎత్తుకొని హల్‌చల్‌గా ఆటపాటలతో ప్రచారం కొనసాగించారు. ఆయనకు మద్దతలుగా కదిలిన వార్డులోని ఓటర్లు అందరూ తామకు తామే అబ్యర్థులుగా అవతారమెత్తారు. అభ్యర్థి వేరు ఓటరు వేరు అనేది ఎక్కడా కనిపించలేదు. వార్డులోని ఓటర్లందరూ అను నిత్యం గుంపు గుంపులుగా గుడులకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి పగలు అభ్యర్థితో కలిసి అవతలి వారికి కనీసం కలిసి మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా కమ్మేసుకుని తేనె తెట్టలాగా కలిసున్నారు. కలిసి తిన్నారు. గుంపుగా కలిసే పడుకున్నారు.

పోలింగ్ రోజు సైలెంటుగా వెళ్లి తామె అభ్యర్థులమన్నట్లు వార్డులోని ఓటర్లందరు సంతోషంగా ఓట్లు వేసి వచ్చేశారు. కౌంటింగ్ ఎలా ఉంటుంది అనేది పూర్తిగా మర్చిపోయి హాయిగా కూర్చున్నారు. ఓట్ల లెక్కింపు అనేది కేవలం నామ మాత్రమే అయ్యింది. తీసిన ప్రతి చీటీ శ్రీనుకే ఫలితమైంది.

# ధరూర్ గ్రామ సర్పంచ్‌గా డి.ఆర్. విజయ్ 2616 ఓట్ల మెజారిటీతో ఘనవిజయం
## ఉపసర్పంచ్‌గా కురువ ఈదన్న
## గద్వాల మార్కెట్ మాజీ డైరెక్టర్ కరెప్ప శుభాకాంక్షలు



**గద్వాల, డిసెంబర్ 12 (నిజాయితి) :** జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల స్థానిక గ్రామ సర్పంచ్‌గా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బలపరిచిన అభ్యర్థి డి.ఆర్. విజయ్ కుమార్‌ను గద్వాల వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ ధరూర్ కర్రెప్ప డి.ఆర్ విజయ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతిస్తున్నారనడానికి గ్రామాల్లో సర్పంచులకు వస్తున్న భారీ మెజార్టీల పరంపర ఒక ప్రత్యక్ష నిదర్శనమన్నారు.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబెర్స్‌ను శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపిన జోగులాంబ గద్వాల్ జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సరితా తిరుపతయ్య



**గద్వాల, డిసెంబర్ 12 (నిజాయితి) :** ఈరోజు జోగులాంబ గద్వాల నియోజకవర్గం గద్వాల్ మండల కేంద్రంలో పూడూరు ఎర్రవల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఇన్చార్జి మాజీ జడ్పీ చైర్పర్సన్ శ్రీమతి సరితా తిరుపతయ్య బలపరిచిన సర్పంచ్ వాసుల మంజుల, ఉప సర్పంచ్ గొంగల్లా శారద, వార్డు మెంబర్లు మాధవి, శారద, రోజమ్మ, జయన్న, సంధ్య, పరశురాముడు, రంగస్వామి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలుపొంది నందున గద్వాల్ మండలం సరిత అమ్మ క్యాంప్ కార్యాలయం నందు సర్పంచ్, వార్డు మెంబెర్స్‌ను శాలువాతో సన్మానించించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నన్ను ఆయన ఆశీర్వదించడం, ప్రజలు అభివృద్ధి కోసం సర్పంచ్ గా అవకాశం ఇచ్చినందుకు నా గెలుపు కోసం కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మరియు మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరితా తిరుపతయ్య గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు..
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# అభివృద్ధి కోసం కాంగ్రెస్ బలపర్చిన జ్యోతిని గెలిపించండి
## ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, డిసెంబర్ 12 (నిజాయితి) :** గొండ్యాల గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన యం. జ్యోతి గారిని అఖండమైన మెజారిటీతో గెలిపించాలని గౌరవ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు.

సర్పంచ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా, ఆయన హన్వాడ మండలంలోని గొండ్యాలలో జ్యోతి తరుపున విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే ప్రతి ఒక్క కుటుంబానికి నిజమైన అభివృద్ధి, నిజమైన సంక్షేమం అందుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయానం, రూ.500కి గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, మహిళా సంఘాల సభ్యులకు రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు... ఇలా అనేక పథకాలు అర్హులైన ప్రతి ఇంటికి చేరుతున్నాయి అని ఆయన చెప్పారు. ఇంకా మరింత సంక్షేమాన్ని, మరింత అభివృద్ధిని ప్రతి గ్రామానికి తీసుకురావాలంటే గ్రామ ప్రజల ఆశీస్సులు, పూర్తి మద్దతు మాకు అత్యవసరం అని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధి, సమస్యల పరిష్కారం, తాండా-వాడాల పురోగతి కోసం జ్యోతి గారికి ఓటు వేసి గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మారేపల్లి సురేందర్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, రామకృష్ణ, వెంకటాద్రి, రమేష్, పాల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిట్ ముందు లొంగిపోయిన ప్రభాకర్ రావు

**హైదరాబాద్, డిసెంబర్ 12:** ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సిట్ ముందు లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో (శుక్రవారం) జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లో దర్యాప్తు అధికారి ఏసీపీ వెంకటగిరి ముందు ప్రభాకర్‌రావు సరెండర్ అయ్యారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే ప్రభాకర్ రావును సిట్ అధికారులు ఆరు సార్లు విచారణ జరిపిన విషయం తెలిసిందే. అయితే సిట్ విచారణకు ప్రభాకర్ సహకరించకపోవడంతో కస్టోడియల్ విచారణకు ఇవ్వాలని సుప్రీంకోర్టును ప్రభుత్వం ఆశ్రయించింది. దీంతో ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు సుప్రీం ధర్మాసనం అనుమతి ఇచ్చింది. ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎస్ఐబీ మాజీ చీఫ్ సిట్ ముందు సరెండర్ అయ్యారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో ప్రభాకర్ రావు విచారణ కొనసాగుతోంది. ఈ ఏడాది మే 29



నుంచి ఇప్పటి వరకు సుప్రీం కోర్టు కల్పించిన మధ్యంతర రక్షణలోనే ప్రభాకర్ రావు ఉన్నారు. మధ్యంతర రక్షణలోనే అరెస్ట్ కాకుండా ఆరు సార్లు విచారణకు వచ్చారు ప్రభాకర్. అయితే ఈ కేసుకు సంబంధించి సుప్రీం కోర్టులో తెలంగాణ ప్రభుత్వం కీలక అఫిడవిట్‌ను దాఖలు చేసింది. మధ్యంతర రక్షణ కల్పించడంతో కేసు విచారణకు ప్రభాకర్ రావు సహకరించడం లేదని కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వాలని, ఈ విచారణ జరిగితే తప్ప ప్రభాకర్ నుంచి ఆధారాలు రాబట్టలేమని సుప్రీం కోర్టులో ప్రభుత్వం వాదనలు వినిపించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు విన్న ఉన్నతన్యాయస్థానం.. ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణకు అనుమతి ఇవ్వడంతో ఆయన లొంగిపోయారు. ఈరోజు ప్రభాకర్ రావు అరెస్ట్ చూపిన తర్వాత ఏడు రోజుల కస్టోడియల్ విచారణ కొనసాగనుంది. కస్టోడియల్ విచారణ రిపోర్టును సుప్రీం కోర్టుకు సిట్ సమర్పించనుంది. ఆ తరువాత చర్యలు తీసుకోవాలనే దానిపై ఉన్నతన్యాయస్థానం కీలక

# జేఎన్టీయూలో కీచక ప్రొఫెసర్ గెస్ట్ ఫ్యాకల్టీపై పలుమార్లు

**హైదరాబాద్, డిసెంబర్ 12:** నగరంలోని జేఎన్టీయూలో దారుణం చోటు చేసుకుంది. గెస్ట్ ఫ్యాకల్టీపై ప్రొఫెసర్ లైంగిక దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఒకే సామాజిక వర్గం అంటూ నమ్మించి మరీ బాధితురాలిని ప్రొఫెసర్ వంచించాడు. ఉద్యోగం నుంచి తీసేస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతూ.. భయపెడుతూ పలుమార్లు ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు తెలుస్తోంది. చివరకు బాధితురాలి



కాపురాన్ని కూడా కూల్చేశాడు కీచక ప్రొఫెసర్. వర్క్ ఉందంటూ బాధితురాలిని అర్ధరాత్రి వరకు తనతోనే ఉంచుకున్నాడు ప్రొఫెసర్. దీంతో భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తడంతో బాధితురాలు ఒంటరిగా ఉంటోంది. అంతేకాకుండా ఆమె ఒంటరితనాన్ని అవకాశంగా మలుచుకుని శారీరకంగా, మానసికంగా ప్రొఫెసర్ మరింతగా వేధింపులకు గురిచేశాడు. తన ఛాంబర్‌లో కూడా బాధితురాలిపై అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. రోజు రోజుకు ప్రొఫెసర్ వేధింపులు అధికమవడంతో బాధితురాలు తీవ్ర మానసిక వేదనకు గురైంది. ప్రొఫెసర్ వేధింపులు భరించలేక పోలీసులను ఆశ్రయించింది. దీంతో నిందితుడిని కేపీహెచ్‌బీ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ప్రముఖ విశ్వ విద్యాలయంలో జరిగిన ఈ ఘటనపై విద్యార్థులు, ఉద్యోగులు భయాందోళనకు గురవుతున్నారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# రేవంత్, మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్ రాచకొండ సీపీ కీలక ఆదేశాలు

**హైదరాబాద్, డిసెంబర్ 12:** సీఎం రేవంత్ రెడ్డి మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. ఉప్పల్ స్టేడియం వేదికగా జరుగనున్న ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఫుట్ బాల్ మ్యాచ్ టికెట్లు కూడా హాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. రేవంత్, మెస్సీ మ్యాచ్ నేపథ్యంలో రాచకొండ సీపీ సుధీర్ బాబు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈరోజు (శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచే ఈవెంట్ ఇది అని అన్నారు. (శనివారం) 7 గంటల నుంచి ఎనిమిది గంటల వరకు మ్యాచ్ జరుగనుందని.. మ్యాచ్ సందర్భంగా అందరూ క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. స్టేడియం దగ్గర పాసులు అమ్మబడవని. ఇప్పటికే ఆన్‌లైన్‌లో పాసులను విక్రయించినట్లు చెప్పారు. పాసులు లేని వారు స్టేడియం వద్దకు రావద్దన్నారు. మెస్సీకి కేటగిరి భద్రత ఏర్పాటు చేశామని.. గ్రీన్ చానెల్ ద్వారా మెస్సీ ప్రయాణం చేస్తారని వెల్లడించారు. మ్యాచ్ లైవ్ టెలికాస్ట్ ఉంటుందని.. టికెట్స్ లేని వారు ఇంట్లో ఉండి



టీవీలో చూడాలని కోరారు. మ్యాచ్‌కు వచ్చే వారు మూడు గంటల ముందే స్టేడియంకు చేరుకోవాలని... ఆలస్యంగా వచ్చే వారిని అనుమతించమని స్పష్టం చేశారు. మ్యాచ్ కోసం వచ్చే వారు పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను వినియోగించాలని సూచించారు. వ్యక్తిగత వాహనాలు తీసుకురావడం వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందని తెలిపారు. వాహనాల పార్కింగ్ కోసం 34 ప్రాంతాల్లో తగిన ఏర్పాట్లు చేశామన్నారు. ఈవెంట్ సక్సెస్ అవ్వడానికి అందరి సహకారం అవసరమని సీపీ చెప్పారు. ఎవరైనా అనుమతి లేకుండా మెస్సీ ని కలవాలి అని ప్రయత్నం చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. 3000 మంది పోలీ సులు మ్యాచ్ కోసం భద్రత విధుల్లో ఉంటా రన్నారు. డ్రోన్ల ద్వారా మ్యాచ్‌ను, భద్రతను పర్య వేక్షిస్తామన్నారు. 450 కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశామని.. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు భద్రతను పర్యవేక్షిస్తామని తెలిపారు. మఫ్టీలో కూడా అధికారులు ఉంటూ ఎప్పటి కప్పుడు ప్రేక్షకుల కదలికలపై నిఘా పెడతారని వెల్లడించారు. నిషేధిత వస్తువులు స్టేడియం లోపలికి తీసుకు రావద్దన్నారు. మ్యాచ్ చూడటం కోసం వచ్చే మహిళా ప్రేక్షకుల కోసం షి టీమ్స్ కూడా అందుబాటులో ఉంటాయని రాచకొండ సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు.

# రాఘవపురంలో బీఆర్ఎస్ జెండా ఎగరాలి



**బీబీనగర్, డిసెంబర్ 12 :** రాఘవపురంలో బీఆర్ఎస్ జెండా ఎగరాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బీబీనగర్ మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బండారు శంకర్ గౌడ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 14వ తేదీన జరగనున్న సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బండారు శంకరయ్యగౌడ్ ఉంగరం గుర్తుపై ఓటు వేసి ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మితే గ్రామ అభివృద్ధి ఆగిపోతుందన్నారు. ప్రజల కోసం పని చేసే అభ్యర్థిని గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పాలనలో సీఎంగా కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన అనేక అభివృద్ధి పనులు చేపట్టారని, ప్రజలందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవడం బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రస్టు బోర్డు మాజీ సభ్యురాలు గుంటిమీది భాగ్యమ్మ దయాకర్, బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జక్కి నగేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు బుయ్య కిశోర్ గౌడ్, నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అశోక్, సుర్వి బస్వరాజు గౌడ్, శివగోని రంగయ్య, ఒంగరి రమేశ్, బండారి ఆనంద్ గౌడ్, బండారి రాఘవేంద్ర గౌడ్, దొంతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, అంబటి పరశురాం, జిల్లా నాయకులు కుతాడి సురేశ్, హరీశ్, వెంకటేశ్, మనోహర్ పాల్గొన్నారు.

# జీహెచ్‌ఎంసీ డివిజన్ల పునర్విభజనపై ఫిర్యాదుల వెల్లువ

**హైదరాబాద్:** డివిజన్ల పునర్విభజనకు సంబంధించి జీహెచ్‌ఎంసీ కి(గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయి. రెండు రోజుల్లోనే ఏకంగా 320 వరకు స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. కొత్త హద్దులతో కూడిన పటాలు ఇవ్వకుండా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఆహ్వానించడం ఏంటని బీజేపీ, ఎంఐఎంలతో పాటు అధికార పార్టీ కాంగ్రెస్ నేతలు గగ్గోలు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో బల్దియా అధికారులు ఓ కీలక నిర?యాన్ని తీసుకున్నారు. ఆన్‌లైన్‌లో డివిజన్ల హద్దుల వివరాలతో పాటు మరికొంత సమాచారాన్ని అందుబాటులోకి ఉంచాలని నిర?యించారు. మరోవైపు కొన్ని డివిజన్ల పేర్లు, హద్దులను మార్చాలని గురువారం ఉన్నతాధికారులు ఏకాభిప్రాయానికొచ్చారు. పునర్విభజన సరిగా కాలేదు : బల్దియా అధికారులు క్షేత్రస్థాయి పరిస్థితులను ఏమాత్రం పట్టించుకోకుండా మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను విభజించారని, డివిజన్‌కు పక్కనే ఉన్న గగన్‌పహాడ్ గ్రామాన్ని 5 కి.మీ.దూరంలోని రాజేంద్రనగర్ డివిజన్‌లో కలిపారంటూ మైలార్‌దేవ్‌పల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు ధనుంజయ కమిషనర్ ఆర్వీ.కర?న్‌కు ఫిర్యాదు చేశారు. తమ డివిజన్‌లో గతంలో లక్ష జనాభా ఉండేదని, ఇప్పటికీ 70 వేల జనాభాతో ఉంచేశారని, పునర్విభజన సరిగా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మీరాలం చెరువుకు దిగువ భాగంలో ఉండే ప్రాంతాలకు, నేషనల్ హైవేకు అవతలి వైపు ఉన్న కాలనీలను కలిపి కిషన్‌బాగ్ డివిజన్‌ను



ఏర్పాటు చేశారని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ విషయంలో మాత్రం జాతీయ రహదారిని హద్దుగా తీసుకున్నామనే అధికారుల తీరుపై నిరసన చేపడతామన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శివరాంపల్లి ప్రాంతాన్ని సులేమాన్‌నగర్ డివిజన్‌లో కలపడంపై స్థానికులు అధికారులపై అసంత ృప్తి వ్యక్తంచేస్తున్నారు. ఎక్కువ ఫిర్యాదులు పేర్లపైనే : చాంద్రాయణగుట్ట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని లలితాబాగ్ డివిజన్, యాకుత్‌పుర నియోజకవర్గంలోని హరిబౌలి, చార్మినార్ నియోజకవర్గంలోని డివిజన్ల హద్దులు, పేర్లను మార్చాలంటూ ఎంఐఎం నేతల నుంచి బల్దియాకు 18 ఫిర్యాదులందాయి. సికింద్రాబాద్‌లోని అడ్డగుట్ట, ఎల్బీనగర్‌లోని హైకోర్టుకాలనీ, ఉప్పల్‌లోని చక్రిపురం కాలనీల పేర్లను మార్చాలని నేతలు కోరుతున్నారు. దాదాపు 20 డివిజన్లకు 60-80వేలు, కనిష‘ంగా 20వేలు గరిష‘ంగా 80వేల జనాభాతో సరిహద్దులను నిర?యించారు. ఈనెల 16న జీహెచ్‌ఎంసీ పాలకమండలి సమావేశం : డివిజన్లలో కొన్ని ప్రాంతాల విలీనంపై చర్చించేందుకు, కార్పొరేటర్ల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అధ్యక్షతన ఈనెల 16వ తేదీన పాలకమండలి సమావేశం నిర్వహించనున్నారు. కార్పొరేటర్ల అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వానికి చేరవేస్తామని అధికారులు చెబుతున్నారు. డిసెంబరు 17తో అభ్యంతరాలపై గడువు ముగియనుంది. 18న డివిజన్ల పునర్విభజనకు తుది ఆమోదం తెలపాలని బల్దియా లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త డివిజన్లపై అభ్యంతరాలతో వరుస కట్టిన నేతలు : చార్మినార్ జోన్‌లోని అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో డివిజన్ల పునర్విభజన ప్రక్రియ సరిగా జరగలేదంటూ అక్బరుద్దీన్ ఒవైసీతోపాటు ఇతర ఎంఐఎం ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ బేగ్ జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ.కర?న్‌కు బుధవారం ఫిర్యాదు చేశారు. ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా, సూచనలు తీసుకోకుండానే హద్దులను నిర?యించారంటూ వారు అభ్యంతరం తెలిపారు. క్షేత్రస్థాయిలో తిరిగితేనే బౌండరీలు తెలుస్తాయని, గూగుల్ పటాలను చూస్తూ ఆన్‌లైన్‌లో డివిజన్ల హద్దులను నిర?యించినట్లయితే సమస్యలు తప్పవని ఓ నేత కమిషనర్‌ను కలిసిన అనంతరం తెలిపారు.

# మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్


**హైదరాబాద్ :** బాగ్ లింగంపల్లిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో పలువురు విద్యార్థులు తీవ్ర అస్వస్థత గురయ్యారు. పాఠశాల సిబ్బంది వైద్య చికిత్స నిమిత్తం కింగ్ కోఠి హాస్పిటల్‌కు తరలించారు. 16 మంది విద్యార్థులు కింగ్ కోటి హాస్పిటల్‌కు తరలించగా, మరో ఆరు మందిని నిలోఫర్ హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందించారు. కాగా, ఈ విషయంపై కింగ్ కోఠి మెడికల్ సూపరింటెండెంట్సంతోష్ స్పందించారు. విద్యార్థులు రాత్రి వారు తిన్న ఆహారం కలుషితం




కావడం వల్ల వాంతులు, విరోచనాలు, కడుపునొప్పితో బాధపడుతున్నారు. డీహైడ్రేషన్ కారణంగా పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. ఇప్పుడు అందరి కండిషన్ స్టేబుల్‌గా ఉందని, పిల్లల ఆరోగ్యంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

# కేబినెట్ హోదాలపై పిల్ హైకోర్టు కీలక ఆదేశాలు


**హైదరాబాద్, డిసెంబరు12:** కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలతో సహా కొందరికీ కేబినెట్ హోదా కల్పిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఓ జీవో ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేత ఏరోళ్ల శ్రీనివాస్ తెలంగాణ హై కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిల్‌పై శుక్రవారం విచారణ జరిగింది. కాంగ్రెస్ నేతలు కేశవరావు , పోచారం శ్రీనివాసరెడ్డి , సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్, చిన్నారెడ్డిలతోపాటు మరో తొమ్మిది మందికి కేబినెట్ హోదా చట్ట విరుద్ధమని పిటిషన్‌లో ప్రస్తావించారు. రిజిస్ట్రీ అభ్యంతరం చెప్పడంతో చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టింది. ఎమ్మెల్యేల సంఖ్యలో 15 శాతం మాత్రమే కేబినెట్ హోదా ఇవ్వాలని వాదనలు వినిపించారు. ముఖ్యమంత్రి,




మంత్రులకు మాత్రమే కేబినెట్ హోదా ఉంటుందని వివరించారు ఏరోళ్ల శ్రీనివాస్. రిజిస్ట్రీ అభ్యంతరాలను తోసి పుచ్చి ఓ నెంబర్ కేటాయించాలని న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేబినెట్ హోదా కల్పించడాన్ని సవాల్ చేస్తూ 2017లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిల్ దాఖలు చేశారని గుర్తుచేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వేసిన పిల్‌తో పాటు బీఆర్ఎస్ పిటిషన్లను కలిపి వచ్చే వారంలో విచారణకు తమ ముందు ఉంచాలని రిజిస్ట్రీకి ఆదేశాలు జారీ చేసింది తెలంగాణ హైకోర్టు.

# గ్రామాల్లోని అభివృద్ధి ఘనత కేసీఆర్‌దే

**పెన్‌పహాడ్, డిసెంబర్ 12 :** రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పెన్‌పహాడ్ మండలం భక్తలాపురం, చీదేళ్ల గ్రామాల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు జట్టుకొండ యమున గణేష్, జూలకంటి ప్రమీల వెంకట్ రెడ్డికి మద్ధతుగా నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. రేవంత్ పాలనలో అన్నీ అమ్మకాలు, అరాచకాలే అన్నారు. మళ్లీ



వచ్చేది కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. రాబోయే రెండేళ్లు చేస్తారనే నమ్మకం ఎవ్వరికీ లేదు అని, ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలే బహిరంగంగా చెబుతున్నట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారు, కేసీఆర్ ఇచ్చిన పథకాలే సక్కగ ఇవ్వలేక సగం ఎగగొట్టారని దుయ్యబట్టారు. ఐదు విడతల రైతు బంధులో ఎంతో మందికి రెండు విడతలే పడ్డట్లు వెల్లడించారు. వడ్లకు బోనస్, తులం బంగారం, మహిళలకు రూ. 2,500, పెన్షన్ల పెంపు ఇలా అన్నీ మోసాలే అని దుయ్యబట్టారు. ఇందిరమ్మ ఇండ్లను నమ్ముకుంటే ఉన్న ఇల్లు పీకి పందిరేసినట్లే అన్నారు. కేసీఆర్ నిర్మాణాలు చేపట్టి అందరిలో ఆనందం నింపితే. రేవంత్ కూల్చివేతలతో అందర్నీ కన్నీళ్లు పెట్టించిండన్నారు. కాంగ్రెస్ అంటే కమీషన్లు.. కొట్లాటలే అన్నారు. గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ పార్టీ వల్లనే సాధ్యం అన్నారు. కాంగ్రెస్ చిల్లర మూకలకు ఎవరు భయపడాల్సిన అవసరం లేదని, ధైర్యంగా నిలబడి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, సింగిల్ విండో చెర్మన్ వెన్న సీతారాంరెడ్డి, నెమ్మాది కృష్ణ, నెమ్మాది గంగారపు శ్రీను పాల్గొన్నారు

# తెలంగాణకు శుభవార్త చెప్పిన కేంద్రం కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం దేశవ్యాప్తంగా పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలలో అత్యంత ముఖ్యమైనది.. దేశవ్యా ప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలపడం. ఈ ప్రతిపాదనలో భాగంగా.. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేస్తూ కేంద్రం అదనపు చేయూతను అందించింది. ఈ వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు ఈ నాలుగు కొత్త పాఠశాలలు తోడవడంతో, రాష్ట్రంలో మొత్తం కేంద్రీయ విద్యాలయాల సంఖ్య 39కి చేరుకు ంది. ఈ కొత్త విద్యాలయాలు ముఖ్యంగా వెనుకబడిన, మారు మూల ప్రాంతాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కొత్త కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కానున్న ప్రాంతాలు, వాటి ప్రయోజనాలు ఇలా ఉన్నాయి. అందులో ఒకటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిధిలో ఉంది. ఇక్కడ కేంద్రీయ




విద్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారికి మెరుగైన ప్రాథమిక, సెకండరీ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుంది. మరొక కేంద్రం ములుగు జిల్లా పరిధిలో ఏర్పాటు. ఇది గిరిజన ప్రాంతం కావడంతో.. ఇక్కడి విద్యార్థులకు కేంద్ర విద్యా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య లభిస్తుంది. జగిత్యాల జిల్లా - చెల్గల్, వనపర్తి జిల్లా - నాగవరం శివార్ లో కూడా వీటిని విద్యాలయాల మంజూరుతో పాటు.. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణలో విద్యా రంగం బలోపేతం కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారీగా నిధులను కేటాయించింది. నూతన విద్యా విధానానికి అనుగుణంగా తెలంగాణలో పీఎం-శ్రీ పాఠశాలల అభివృద్ధికి కూడా కేంద్రం నిధులు మంజూరు చేయగా.. దీని ద్వారా కేంద్ర విద్యా సంస్థల విస్తరణ ద్వారా, విద్యార్థులు తమ సొంత ప్రాంతా ల్లోనే మెరుగైన ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం అవుతు ంది. ఇవి కాకుండా.. కేంద్ర కేబినెట్ సమావేశంలో 2027 జనగణన , మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మార్పు వంటి కీలక నిర్ణయాలపై కూడా చర్చించారు.

## టీడీపీ నేత సంచలన కామెంట్స్ జగన్ ఏపీ మాఫియా డాన్

**అమరావతి:** 'జగన్ ఆంధ్ర గూండారాజ్ మాత్రమే కాదు... మాఫియా డాన్ కూడా' అని టీడీపీ అధికార ప్రతినిధి మహాసేన రాజేశ్ విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'బోరుగడ్డ అనీల్ రాష్ట్రం కోసమో, దేశం కోసమో పనిచేసిన వ్యక్తి కాదు. కేవలం ఓ రౌడీషీటర్. అలాంటి వ్యక్తిని బెయిల్‌పై జగన్ బయటకు తీసుకొచ్చి అంత ప్రేమ చూపడంలో మర్మం ఏమిటో? తల్లి చెల్లి అని తేడా లేకుండా బూతులు మాట్లాడే వ్యక్తిని బెయిలుపై బయటకు తీసుకురావాల్సిన అవసరం ఏమిటో జగన్ చెప్పాలి' అని రాజేశ్ డిమాండ్ చేశారు.డ్రగ్స్ ముఠాకు జగన్ అండ: మేడారాష్ట్రంలో డ్రగ్స్ ముఠాలను జగన్ పెంచి పోషిస్తున్నారని టీడీపీ అధికార ప్రతినిధి మేడా విజయశేఖర్ రెడ్డి విమర్శించారు. '2019-24 మధ్య ఐదేళ్లలో రాష్ట్రంలో కల్తీ మద్యం, డ్రగ్స్‌ను విచ్చలవిడిగా సరఫరా చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. వైసీపీ విద్యార్థి విభాగం నాయకుడు కొండారెడ్డి డ్రగ్స్ కేసులో పట్టుబడితే ఏదో చిన్న పిల్లాడు తెలియక చేశాడని జగన్ మాట్లాడారు. ఆయన డ్రగ్స్ ముఠాలకు ఏ స్థాయిలో సహకరిస్తున్నారో తెలుసుకోవడానికి ఆ మాటలే నిదర్శనం' అని మేడా అన్నారు.

## కడప కొత్త మేయర్‌పై ఫ్లెక్సీల కలకలం



**కడప, డిసెంబర్ 12:** కడప మేయర్‌గా పాకా సురేష్ ఎన్నికైన విషయం తెలిసిందే. అయితే తొలిరోజే కొత్త మేయర్‌కు చేదు అనుభవం ఎదురైంది. మేయర్ సురేష్‌కు వ్యతిరేకంగా నగరంలో కొందరు వ్యక్తులు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం కలకలం రేపుతోంది. ఫ్లెక్సీలో మేయర్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మన కడపకు ఇదేమి కర్మ.. సిగ్గు సిగ్గు అంటూ ఫ్లెక్సీలో రాతలు ఉన్నాయి. ప్రస్తుతం ఈ ఫ్లెక్సీలు నగరంలో చర్చనీయాంశంగా మారాయి.అంతేకాకుండా.. తన సొంత ఇంటి పన్ను చెల్లించకుండా కార్పొరేషన్ ఆదాయానికి సురేష్ గండి కొట్టారంటూ గుర్తు తెలియని వ్యక్తులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. జగన్ ప్రభుత్వంలో కార్పొరేటర్‌గా ఉండి 1.లక్షా 26 వేలు పైచిలుకు ఇంటి పన్ను చెల్లించకుండా ఎగ్గొట్టారంటూ ఫ్లెక్సీలో రాశారు. అయితే ఈ ఫ్లెక్సీలపై మేయర్ అనుచరులు తీవ్ర ఆగ్రహం, అభ్యంతరం వ్యక్తం చేశారు. వెంటనే నగరంలో వెలసిన ఫ్లెక్సీలను మేయర్ అనుచరులు తీసివేశారు. అసలు ఫ్లెక్సీలు ఎవరు ఏర్పాటు చేశారనే దానిపై ఆరా తీస్తున్నారు.కాగా.. నిన్న కడప కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలో మేయర్‌గా పాకా సురేష్‌ను వైసీపీ కార్పొరేటర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ పర్యవేక్షణలో ఎన్నిక జరుగగా.. మేయర్ అభ్యర్థిగా పాకా సురేష్ అభ్యర్థిత్వాన్ని వైసీపీ కార్పొరేటర్లు, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, షఫీలు బలపరిచారు. దీంతో పాకా సురేష్ ఏకగ్రీవంగా మేయర్‌గా ఎన్నికైనట్లు జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ ప్రకటించారు.

## దామినేడులో శాప్‌కు భారీగా భూమి కేటాయింపు



**తిరుపతి,డిసెంబర్ 12:** చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం క్రీడా అభివృద్ధికి అధిక ప్రాధాన్యతను ఇస్తుంది. తిరుపతిలోని దామినేడు వద్ద ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్)కు 28.37 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతిలో క్రీడ అభివృద్ధికి భూమిని కేటాయించాలని గతంలో సీఎం చంద్రబాబుని శాప్ చైర్మన్ రవి నాయుడు కోరిన సంగతి తెలిసిందే. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ.. తిరుపతిని స్పోర్ట్స్ కేంద్రంగా మారుస్తామని ఆయన స్పష్టం చేశారు. అతి త్వరలోనే స్పోర్ట్స్ సిటీని నిర్మణానికి శ్రీకారం చేపడతామని పేర్కొన్నారు. స్పోర్ట్స్ సిటీకి భూమిని కేటాయించినందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేశ్‌తోపాటు క్యాబినెట్ సభ్యులకు రవి నాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీలో భారీ పేలుడు




**విశాఖపట్నం (గాజువాక), డిసెంబరు12:** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లోని డంప్‌యార్డులో (శుక్రవారం) భారీ పేలుడు సంభవించింది. (లేడర్ రిపేర్ షాప్) డిపార్ట్‌మెంట్‌లో మంటలు వ్యాపించాయి. డిపార్ట్‌మెంట్‌లో హార్ట్‌మెటల్ వంపడంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. పేలుడు ధాటికి భారీగా శబ్దం వచ్చింది. భారీ పేలుడుతో పరుగులు తీశారు కార్మికులు. ఈ ఘటనతో కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. యాజమాన్యం వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందజేశారు. ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. కార్మికులను దూరంగా యాజమాన్యం పంపించి వేసింది. మంటలు వెంటనే ఫైర్ సిబ్బంది ఆర్పి వేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది.

# జగన్ హయాంలోనే రథాలు తగలబెట్టడం, దేవాలయాలపై దాడులు



**ఢిల్లీ, డిసెంబరు12:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాశ్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 2019 నుంచి 2024 వరకు హిందూ వ్యతిరేక ప్రభుత్వం రాజ్యంమేలిందని ధ్వజమెత్తారు.అందుకు నిదర్శనం రథాలు తగలబెట్టడం , హిందూ దేవాలయపై దాడి చేయడమని చెప్పుకొచ్చారు. ఆలయాన్ని అడ్డంపెట్టుకుని అపచారాలు, అవినీతికి పాల్పడ్డారని ఫైర్ అయ్యారు.ధనార్జన క్షేత్రంగా మార్చారు.జగన్ హయాంలో ధార్మిక క్షేత్రాన్ని ధనార్జన క్షేత్రంగా మార్చారని ఆరోపించారు. ధర్మకర్త మండలి, అధ్యక్షులు, అధికారులు స్వామి వారి పవిత్రను దెబ్బతీశారని విమర్శలు చేశారు. తమ ప్రభుత్వంలో తిరుమల వేంకటేశ్వర స్వామివారి ప్రసాదం లడ్డూని భక్తులందరూ ఎంతో సంతోషంగా తీసుకొంటున్నారని చెప్పుకొచ్చారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో లడ్డూపైన పొరలు వచ్చేవని... సరిగా రాకపోవడం వాసన వచ్చేదని తెలిపారు. ఈ అంశాన్ని గతంలో టీటీడీ చైర్మన్‌కి చెప్పినప్పటికీ పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు.చిన్న దొంగతనమా..?'అపచారం,అవినీతి అక్రమాలకు టీటీడీని గత వైసీపీ పాలకులు వాడుకున్నారు. రవికిరణ్ అనే అతను పరకామణి (డాలర్లు) దొంగలిస్తే చిన్న దొంగతనమని జగన్ అంటున్నారు... అసలు ఆయనకు బుద్ధి ఉందా..?. అదే ఆయన దేవుడు దగ్గర జరిగి ఉంటే ఇలానే స్పందించే వారా..?. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత విచారణకు ఆదేశిస్తే పోలీసు అధికారులను ఒత్తిడికి గురి చేశారాని చెబుతున్నారు. ఏవీఎస్ఓ అధికారి సతీశ్ కుమార్ మ ృతిచెందిన విధానం అందరూ చూశారు. టీటీడీలో దొంగతనం చేసిన రవికుమార్ అనే వ్యక్తి నుంచి జగన్ రెడ్డి రూ.14 కోట్ల ఆస్తులను రాయించుకున్నామని చెప్పారు. దొంగతనాన్ని, గిప్టుగా చేశారు . కరుణాకర్ రెడ్డి నేను ఉప్పు, నిప్పు అని చెబుతుంటారు..... ఆరోజు ఎందుకు ప్రశ్నించలేదు. నిందితుడు రవికుమార్ ఒక నెల ముందే తన ఆస్తులను టీటీడీకి రాసిస్తామని చెప్పారు . ధార్మిక క్షేత్రంలో దాపరికాలు చేశారు. విజువల్స్ ఎక్కడ..?' రవికుమార్ డాలర్లను దొంగలించిన సమయంలో విజువల్స్ ఎక్కడికి వెళ్లాయి. ఆ విజువల్స్ ఏమయ్యాయి జగన్ రెడ్డి. వీడియో ఏమైందనే దానిపై నేను హైకోర్టులో పిటిషన్ కూడా నమోదు చేశాను. ఈ సందరరేగా జగన్ రెడ్డిని మూడు ప్రశ్నలు అడుగుతున్నాను. పోలీసుల నుంచి ఒత్తిడి వచ్చిందని చెప్పారు, ఎవరా పోలీసులు.. ?. గత పాలనలో ఐపీసీ సెక్షన్లు నడవలేదు. వేంకటేశ్వర స్వామి భక్తులు ఎవరు ఆందోళన చెందొద్దు. గత ప్రభుత్వం చేసిన తప్పు ను సరిదిద్దుకుంటూ తాము ముందుకు వెళ్తున్నాం. కూటమి ప్రభుత్వంలో భక్తులందరూ సంతోషంగా స్వామివారి దర్శనం చేసుకోవాలి'.

# మహిళా అంధ క్రికెటర్ల విజయం దేశానికే గర్వకారణం: డిప్యూటీ సీఎం పవన్




**అమరావతి, డిసెంబర్ 12:** ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టుతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. (శుక్రవారం) మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో క్రికెటర్లు, శిక్షకులు, సహాయక సిబ్బందితో డిప్యూటీ సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కప్ సాధించిన క్రికెటర్లను అభినందించిన పవన్.. ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షలు చొప్పున చెక్కులు అందించారు. ప్రతి మహిళా క్రికెటర్‌కు పట్టు చీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీతో కూడిన బహుమతులను అందించి సత్కరించారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ మాట్లాడుతూ.. మహిళా అంధ క్రికెటర్లు సాధించిన విజయం దేశానికే గర్వకారణమన్నారు. అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని.. అన్ని విధాలా అండగా నిలవాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. మహిళా క్రికెటర్లు తెలిపిన అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ప్రపంచ కప్ గెలిచిన జట్టులో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణులు దీపిక (జట్టు కెప్టెన్), పాంగి కరుణ కుమారి ఉండటం సంతోషంగా ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.ఇక ఈ సమావేశంలో భాగంగా జట్టు కెప్టెన్ దీపిక తమ గ్రామ సమస్యలను ఉపముఖ్యమంత్రికి దృష్టికి తీసుకెళ్లారు. తమ గ్రామానికి రహదారి సౌకర్యం కావాలని దీపిక విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన పవన్.. ఇందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన క్రికెటర్ కరుణ కుమారికి చేసిన విజ్ఞప్తులపైనా తక్షణమే చర్యలు ప్రారంభించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారు.

# విశాఖకు 5 లక్షల ఐటీ ఉద్యోగాలే లక్ష్యం




**విశాఖపట్నం, డిసెంబర్ 12:** అంతర్జాతీయ స్థాయి దిగ్గజ ఐటీ కంపెనీ విశాఖలో అడుగుపెట్టడం చారిత్రాత్మక మైలురాయి అని ఐటీ మంత్రి నారా లోకేష్ అన్నారు. శుక్రవారం నాడు విశాఖలో కాగ్నిజెంట్ సహా 9 ఐటీ కంపెనీల శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. విజన్ వాస్తవ రూపం దాలిస్తే కాగ్నిజెంట్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలుగా మారతాయన్నారు. 2025 దావోస్‌లో కలిసి కాగ్నిజెంట్‌ను విశాఖకు ఆహ్వానించామని.. ఇప్పుడు మళ్లీ దావోస్‌కు వెళ్లకము౦దే ఆ సంస్థ ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించిందని తెలిపారు. నూతన కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేసిందని అన్నారు.ప్రోత్సాహకంగా ఎకరా భూమిని 99 పైసలకు ఇస్తామని వారికి హామీ ఇచ్చామని.. ఆ మేరకే వారికి భూమి ఇచ్చామని వెల్లడించారు. సీఎం చంద్రబాబుకు 11 నెలలు అంటే సుదీర్ఘ కాలం అని.. ఆయనకు రియల్ టైమ్‌లో నిర్ణయాలు జరగాలని ఆశిస్తారని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు కేబినెట్‌లో మంత్రులందరం స్వేచ్ఛగా రాష్ట్ర అభివృద్ధికి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. విశాఖపట్నం ఐటీ, జీసీసీ కేంద్రంగా మారుతుందని.. విశాఖ ఎకనామిక్ రీజియన్ కూడా ఈ ప్రాంత అభివృద్ధిని మారుస్తుందని పేర్కొన్నారు. వై నాట్ వైజాగ్ అనే ప్రశ్న ఉదయించేలా ఐటీ కంపెనీలు, పరిశ్రమల్ని ఈ ప్రాంతానికి ఆహ్వానిస్తున్నామన్నారు.ఆర్సెలార్ మిట్టల్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థ ఈ ప్రాంతానికి వస్తోందని మంత్రి తెలిపారు. గతంలో హైదరాబాద్‌లో ఊరు చివరగా జూబ్లిహిల్స్ చెక్ పోస్టు ఉండేదని... ఇప్పుడు అక్కడ చెక్ పోస్టు కాదు అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలకు ప్రతీకగా మెట్రో స్టేషన్ ఉందన్నారు. తమ ముఖ్యమంత్రి ఓ జీపీఎస్ అని.. నిరంతరం అందరినీ అభివృద్ధి వెంట పరుగులు పెట్టిస్తారని అన్నారు. రాష్ట్రంలో పెట్టిన ప్రతీ ప్రాజెక్టునూ ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి చేయూత అందిస్తామని చెప్పామని... ఇప్పుడు కాగ్నిజెంట్‌కు కూడా అదే స్థాయి ప్రోత్సాహం అందిస్తామని స్పష్టం చేశారు.కాగ్నిజెంట్‌లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖ బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని సూచించారు. 5 లక్షల ఐటీ ఉద్యోగాలు ఈ ప్రాంతానికి వచ్చేలా తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ భారత్‌ను అభివృద్ధిబా టలో నడుపుతుంటే ఏపీని సీఎం చంద్రబాబు నాయుడు పురోగతి బాట పట్టిస్తున్నారని అన్నారు. వారిరువురూ 25 ఏళ్ల వయస్సున్న యువకుల్లా దేశ, రాష్ట్రాభివృద్ధికి పనిచేస్తున్నారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

# అమరావతి ఏపీ అధికారిక రాజధాని కేంద్రానికి ప్రభుత్వం లేఖ



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి రాజధాని ఉండాలని అమరావతికి శంఖుస్థాపన చేసిన విషయం తెలిసిందే. కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక అమరావతి పనుల్లో జోరు పెరిగింది. అనుమతులు నిధులు కేటాయిస్తున్నారు. ఏపీ రాజధాని నిర్మాణానికి కేంద్ర సహాయం కూడా కోరుతున్నారు. అయితే అమరావతికి ఇంకా చట్టబద్ధత రాలేదు. ఆంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధాని అని ఏపీ పునర్వవస్థీకరణ చట్టంలో లేదు. ఈ నేపథ్యంలో అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టంలో సవరణ చేయాలని తాజాగా కేంద్రానికి ప్రభుత్వం లేఖ రాసింది. 2024 జూన్ 2 నుంచి అమరావతి ఆంధ్రప్రదేశ్ రాజధానిగా ఉంటుందని.. ఈ మేరకు విభజన చట్టంలోని సెక్షన్ 5(2)లో సవరణ చేయాలని కోరారు.అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పిస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టాన్ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. అయితే ఎప్పటి నుంచి దాన్ని అమల్లోకి తెచ్చినట్లో చెప్పాలని, ఆ విషయంలో స్పష్టత ఇవ్వాలంటూ కేంద్ర హోం శాఖ ఇటీవల.. ఏపీ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పష్టత ఇస్తూ తాజాగా చీఫ్ సెక్రటరీ కేంద్రానికి లేఖ రాశారు. 2024 జూన్ 2 నుంచి అమరావతి.. ఆంధ్రప్రదేశ్ అధికారిక రాజధానిగా ఉంటున్నట్లు.. ఆ మేరకు విభజన చట్టంలోని సెక్షన్ 5(2)లో మార్పులు చేయాలని కోరారు. దీని ఆధారంగా కేంద్ర హోం శాఖ కేబినెట్ నోట్ తయారుచేసిందని తెలుస్తోంది. అనతంరం దాన్ని కేబినెట్ ముందుకు తీసుకెళ్లనున్నట్లు సమాచారం. ఈ నెల చివరి నాటికి కేంద్ర మంత్రివర్గం దీనికి ఆమోదం తెలపనున్నట్లు.. 2026 ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో పునర్విభజన బిల్లు పార్లమెంట్ ముందుకు వచ్చే అవకాశం ఉంది.మరోవైపు, 2019%-%2024 మధ్య వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల బిల్లు తీసుకొచ్చింది. అయితే దీన్ని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసి.. అమరావతిని ఆంధ్రప్రదేశ్ అధికారిక, ఏకైక రాజధానిగా గుర్తించాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. కాగా, అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు ఏపీ పునర్విభజన చట్టం-2014లోని సెక్షన్ 5(2)ను సవరించాల్సి ఉండగా.. దీనికి న్యాయ శాఖ ఆమోదం లభించింది. అయితే శీతకాల సమావేశాల్లో పార్లమెంట్‌లో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు ఇంతకుముందు వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఫిబ్రవరిలో ప్రవేశపెట్టను న్నట్లు వార్తలు వస్తున్నాయి.ఏపీ పునర్విభజన చట్టం సవరణ బిల్లు కేంద్ర మంత్రివర్గ సమావే శంలో ఆమోదం పొందాలి. అనంతరం పార్లమెం టు కూడా ఆమోద ముద్ర వేస్తే.. అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అధికారికంగా ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. కాగా, దాదాపు ఐదేళ్లుగా స్తంభించిపోయిన అమరావతి రాజధాని చట్టబద్ధత ప్రక్రియను ఓ కొలిక్కి తీసుకురావ డానికి వేగంగా అడుగులు పడుతున్నాయి.

# 60 టీటీడీ ఆలయాల్లో అన్నప్రసాద వితరణకు ఏర్పాట్లు



**తిరుమల :** టీటీడీ ఆలయాలలో భక్తులకు నాణ్యమైన, రుచికరమైన అన్నప్రసాద వితరణ చేసేందుకు ఏర్పాట్లు చేపట్టింది. అన్నప్రసాద వితరణకు ఇప్పటికే ఆలయ ఈవో పలుమార్లు సమీక్షలు నిర్వహించారు. అన్నప్రసా దం వితరణ, తయారీకి ధార్మిక సంస్థలు, మఠాలు ముందుకు వచ్చే వారితో అవగాహన చేసేందుకు చర్యలు తీసుకుంది . మొత్తం 60 టీటీడీ ఆలయాల్లో అన్నప్రసాదం పంపిణీకి త్వరలో శ్రీకారం చుట్టనున్నారు. తిరుమల శ్రీవారి భక్తులకు ఉచితంగా అన్నప్రసాదాలు అందించేందుకు 1985 ఏప్రిల్ 6న టీటీడీ ప్రారంభించింది. మొదట తిరుమలలో కల్యాణకట్ట ఎదురుగా గల పాత అన్నదానం కాంప్లెక్స్‌లో అన్నదానం జరుగగా 2011 నుంచి తిరుమలలో అత్యాధునిక వసతులతో నిర్మించిన మాత శ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో అన్నప్రసాదం అందిస్తున్నారు. నవంబర్ 15 నాటికి రూ. 2,316 కోట్లు ఈ ట్రస్ట్ కు డిపాజిట్‌గా జమ అయ్యాయి.ప్రస్తుతం తిరుమలలోని శ్రీ మాతృశ్రీ అన్నప్రసాద వితరణ కేంద్రంతో పాటు, రాంబగీచ బస్టాండు, ఏఎంసీ, సీఆర్వో, పీఏసీ-1 వద్ద ఫుడ్ కౌంటర్లు, పీఏసీ 2, పీఏసీ -4, పీఏసీ 5 హాల్స్, వైకుంఠం క్యూకాంప్లెక్స్ -1, 2లోని కంపార్ట్‌మెంట్లు, నారాయణ గిరి షెడ్స్, బయటి క్యూ లైన్స్ లలో అన్నప్రసాద వితరణ జరుగుతోంది. తిరుమలలో సాధారణ రోజుల్లో 1.80 లక్షల నుంచి 1.90 లక్షల మంది, వారాంతపు రోజులలో రోజుకు 2 లక్షల నుంచి 2.10 లక్షల స్వీకరిస్తున్నారు.

శనివారం,
డిసెంబర్ 13, 2025
TGTEL/25/A3750 ... నిజమే ...
నిజాయితీ
https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక



# ఒకే వేదికపైకి అమిత్ షా , మోహన్ భగవత్




**న్యూ ఢిల్లీ :**కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రాష్ట్రీయ స్వయం సంచాలక్ మోహన్ భగవత్ ఒకే వేదికపై కలుసుకోబోతున్నారు. శుక్రవారం(డిసెంబర్ 12) ఇద్దరు నేతలు అండమాన్ నికోబార్ దీవులను సందర్శించనున్నారు. అండమాన్‌లోని విజయపురంలో వీడీ సావర్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2.30 గంటలకు ఇద్దరు నేతలు సావర్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 3.30 గంటలకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ సందర్భంగా సావర్కర్ పై రూపొందించిన ఒక పాటను ఇదరు కలిసి విడుదల చేస్తారు.డిసెంబర్ 12 రాత్రి లేదా డిసెంబర్ 13 ఉదయం అమిత్ షా దీవులకు వస్తారని భావిస్తున్నారు. ఇదిలా ఉండగా, డిసెంబర్ 13 సాయంత్రం విజయపురంలోని ఐటీఎఫ్ మైదానంలో జరిగే బహిరంగ ర్యాలీలో మోహన్ భగవత్ ప్రసంగించే అవకాశం ఉంది.అమిత్ షా ు మోహన్ భగవత్ పర్యటన నేపథ్యంలో అండమాన్ నికోబార్ దీవుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. సర్ సంఘ్చాలక్‌గా మోహన్ భగవత్ ఈ ద్వీపసమూహానికి ఇది మొదటి పర్యటన అవుతుంది. దాదాపు రెండు దశాబ్దాల క్రితం సర్కార్యవాహుడిగా భగవత్ అండమాన్ %--% నికోబార్ దీవులను సందర్శించారు. కాగా, ఇది అమిత్ షా రెండవ పర్యటన అవుతుంది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని పురస్కరించుకుని జనవరి 2023లో అమిత్ షా సందర్శించారు. నిజానికి, వీర్ సావర్కర్ ప్రసిద్ధ కవిత “సాగ్ర ప్రాణ తల్మాల” (ఓ మహాసముద్రమా, నా ఆత్మ ఆరాటపడు తోంది, నన్ను మాత ృభూమికి తీసుకెళ్లు) రచన 116వ వార్షికోత్సవాన్ని పురస్కరి ంచుకుని మహారాష్ట్ర లోని ఒక ప్రముఖ వ్యాపార బ ృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. సావర్కర్ ఈ కవితను 1909లో రాశారు. బ్రిటిష్ వారు ఆయనను 1911లో పోర్ట్ బ్లెయిర్ (ప్రస్తుతం శ్రీ విజయపురం అని పిలుస్తారు)లోని సెల్యులార్ జైలులో బంధించారు.

# ఒక్క సిగరెట్ తాగితే ఏమీ అయిపోదు



**న్యూ ఢిల్లీ :**పార్లమెంట్ పరిసరాల్లో టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ సిగరెట్ తాగారని బీజేపీ ఆరోపించిన నేపథ్యంలో ఈ వార్త వైరల్‌గా మారింది. ఈ ఘటనపై సౌగతా రాయ్ స్పందించారు. దిల్లీలో కాలుష్యాన్ని తగ్గించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. కాలుష్య సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. శుక్రవారం ఆయన పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్ చేశారు.“దేశ రాజధాని దిల్లీలో నెలకొన్న కాలుష్య సమస్య నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. సభ లోపల సిగరెట్లు తాగడంపై నిషేధం ఉంది. కానీ, సభ వెలుపల బహిరంగ ప్రదేశంలో సిగరెట్లు తాగడానికి ఎలాంటి అభ్యంతరం లేదు. బీజేపీ ప్రభుత్వ హయాంలో దిల్లీలో కాలుష్యం అత్యధిక స్థాయిలో ఉంది. ఇలాంటి ఆరోపణలు చేయడం మానేసి, వాయు కాలుష్యం దృష్టి పెట్టాలి. ఒక్క సిగరెట్ తాగడం వల్ల కాలుష్యమేమీ పెరిగిపోదు” అని టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ వ్యాఖ్యానించారు.గురువారం పార్లమెంట్ వెలుపల ధూమపానం చేస్తూ కనిపించారు టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్. అప్పుడు ఆయన్ను కేంద్ర మంత్రులు గజేంద్ర షెకావత్, గిరిరాజ్ సింగ్ నిలదీశారు. ప్రజా ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తూ సిగరెట్ తాగడాన్ని ప్రశ్నించారు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఆ వీడియోలో సౌగతా రాయ్ తన ఎడమ చేతిలో సిగరెట్ పట్టుకుని కనిపించారు. తనను తాను సమర్థించుకుంటూ, బహిరంగ ప్రదేశంలోనే ధూమపానం చేస్తున్నానని అన్నారు. పార్లమెంట్ భవనం లోపల ధూమపానం చేయట్లేదని అన్నారు.

# ఇండిగో సంక్షోభం- నలుగురు అధికారులు సస్పెండ్






**న్యూ ఢిల్లీ :**దేశీయ విమానయాన రంగంలో తీవ్ర గందరగోళానికి కారణమైన ఇండిగో ఎయిర్‌లైన్స్‌పై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) కఠినంగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే చర్యలు కూడా ప్రారంభించింది. తాజాగా నలుగురు ఫ్లైట్ ఆపరేషన్స్ ఇన్‌స్పెక్టర్లను సస్పెండ్ చేసింది.పర్యవేక్షణలో లోపాల వల్లే ఇండిగోలో సంక్షోభం తలెత్తినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. దీంతో విమానాల భద్రత, కార్యాచరణను పర్యవేక్షించే నలుగురు అధికారులను సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. సంక్షోభం తలెత్తడానికి వీరు విధుల్లో నిర్లక్ష్యం వహించడమే కారణమని, అందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.డీజీసీఏలో కీలక స్థానంలో ఉండే పని విమాన సంస్థల కార్యకలాపాలను పర్యవేక్షించడం, పైలట్ల శిక్షణ, సర్టిఫికేషన్, భద్రతా ప్రమాణాల అమలు, ఆపరేషనల్ ఆడిట్ల వంటి కీలక అంశాలను పరిశీలించడం. ఇండిగోలో కొనసాగుతున్న పెద్ద ఎత్తున రద్దుల విషయంలో వీరి పాత్రపై ప్రశ్నలు తలెత్తడంతో సస్పెండ్ తీసుకున్నట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు.ప్రయాణికుల తంటాలు!శుక్రవారం ఒక్కరోజే బెంగళూరు విమానాశ్రయం నుంచి ఇండిగో 54 విమానాలను రద్దు చేసింది. వీటిలో 31 అరైవల్స్, 23 డిపార్చర్లు ఉన్నాయి. గురువారం అయితే దిల్లీ, బెంగళూరు నుంచి 200కు పైగా విమానాలను రద్దు చేసిన విషయం తెలిసిందే. ఈ వరుస రద్దులతో ప్రయాణికులు పెద్ద ఎత్తున ఇబ్బందులు ఎదుర్కొంటూ కౌంటర్ల వద్ద ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విమానాల ఆలస్యం, చివర్లో ఆకస్మిక రద్దు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకపోవడం వల్ల వేలాది మంది గంటల తరబడి ఎయిర్‌పో ర్టుల్లోనే గడపాల్సి వస్తోంది. కుటుంబాలతో ప్రయాణిస్తున్న వారికి, విదేశీ కనెక్టింగ్ ఫ్లైట్ ఉన్నవారికి, అత్యవసర ప్రయాణాలు ప్లాన్ చేసినవారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతు న్నాయి.డీజీసీఏ విచారణ వేగవంతంఇండి గోలోని సమస్యలపై డీజీసీఏ ఇప్పటికే ప్రత్యేక విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. గురువారం ఇండిగో %జజుూ% పీటర్ ఎల్బర్స్ విచారణ ప్యానెల్ ముందు హాజరయ్యా రు. అయితే వివరాలు పూర్తిగా ఇవ్వలేదన్న కారణంతో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు మళ్లీ హాజరుకావాలని ఆదేశించారు. ఆయనతో పాటు ఇసిద్రే పోర్కెరాస్ కూడా విచారణకు హాజరు కానున్నారు. ఇంతవరకు పరిస్థితి ఎలా ఉందో ప్రత్యక్షంగా తెలుసుకోవడం కోసం డీజీసీఏ అధికారులు ఇండిగో హెడ్‌క్వార్టర్స్‌లోనే బస చేస్తూ రికార్డులు, రోజువారీ , సిబ్బంది ప్లానింగ్, డ్యూటీ రోస్టర్లు అంశాలను పరిశీలిస్తున్నారు

# కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

## - ప్రధాని, రాష్ట్రపతి సంతాపం



**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, లోక్?సభ మాజీ స్పీకర్, కేంద్ర మాజీ హోం మంత్రి శివరాజ్ పాటిల్ శుక్రవారం తెల్లవారు జామున కన్నుమూశారు. కొంతకాలంగా వయసు సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన మహారాష్ట్ర లాతూర్?లోని తన స్వగ ృహంలో తుదిశ్వాస విడిచారు. పాటిల్ మ ృతి పట్ల ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంతాపం తెలిపారు. ఆయనకు కుమారుడు శైలేష్ పాటిల్, కుమార్తె ఉన్నారు. శివరాజ్ పాటిల్ కోడలు అర్చన ఇప్పుడు బీజేపీలో ఉన్నారు. శివరాజ్ పాటిల్ పంచమశాలి లింగాయత్ వర్గానికి చెందినవారు. 1963లో విజయ పాటిల్‌తో ఆయన వివాహం జరిగింది.శివరాజ్ పాటిల్ 1935 అక్టోబర్ 12న అప్పటి హైదరాబాద్ రాష్ట్రం ( ప్రస్తుత మహారాష్ట్ర, మరాఠ్వాడా ప్రాంతం) లాతూర్ జిల్లాలోని చకూర్ గ్రామంలో జన్మించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో సైన్స్ గ్రాడ్యుయే షన్ పూర్తి చేశారు. ఆ తర్వాత ముంబై వెళ్లి, బాంబే యూనివర్సి టీలో న్యాయశాస్త్రం చదివారు.1967లో రాజకీయాల్లో కి1967లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఆయన అడుగుపెట్టారు. 1972 నుంచి 1980 వరకు రెండు పర్యాయాలు లాతూర్ ఎమ్మెల్యేగా పనిచేశారు. సహాయమంత్రి, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, స్పీకర్ వంటి అనేక పదవులను నిర్వహించారు. 1980లో లాతూర్ నియోజకవర్గం నుంచి తొలిసారిగా లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1999 వరకు ఏకధాటిగా ఏడు లోక్‌సభ ఎన్నికల్లో (1980, 1984, 1989, 1991, 1996, 1998, 1999) విజయం సాధించారు. 2004 లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం బీజేపీ అభ్యర్థి రూపతాయ్ పాటిల్ నిలంగేకర్ చేతిలో ఓటమి పాలయ్యారు.ప్రధాని రేసులోవాస్త వానికి 2004 ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ, ఆయనకు కేంద్ర మంత్రివర్గంలో అత్యంత కీలకమైన హోం మంత్రి పదవి దక్కింది. జూలై 2004లో ఆయన రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. ఆ ఎన్నికల్లో ఆయన ఓడిపోకుండా ఉంటే ప్రధాన మంత్రి అయ్యే వారని అప్పట్లో చర్చ జరిగింది.ఇందిరా గాంధీ ప్రభుత్వంలో రక్షణ శాఖ సహాయ మంత్రిగా, వాణిజ్య శాఖ స్వతంత్ర బాధ్యతలను నిర్వహించారు. ఆ తర్వాత సైన్స్ అండ్ టెక్నాలజీ, అణు శక్తి, ఎలక్ట్రానిక్స్, అంతరిక్షం, మహాసముద్రాల అభివ ృద్ధి వంటి శాఖల్లో కూడా పనిచేశారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వంలో పర్సనల్, రక్షణ ఉత్పత్తుల మంత్రిగా, తరువాత పౌర విమానయానం, పర్యాటక శాఖల స్వతంత్ర బాధ్యతలు కూడా నిర్వహించారు.పాటిల్ హయాంలోనే ముంబై దాడులు-అందుకే రాజీనామా2008లో ముంబై ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు పాటిల్ హోంమంత్రిగా ఉన్నారు. ఈ క్రమంలో ఆయనపై తీవ్రమైన ఒత్తిడి రావడంతో పదవికి రాజీనామా చేశారు. అలాగే, పశ్చిమ బెంగాల్ నందిగ్రామ్‌లో శాంతిభద్రతలను పునరుద్ధరిం చడానికి కేంద్ర రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌ను పంపడంలో ఆయన విఫలమయ్యారన్న ఆరోపణలు ఆయనపై ఉన్నాయి. ఆ సమయ ంలో నందిగ్రామ్‌లో జరిగిన పోలీసు కాల్పుల్లో అనేకమంది మరణించారు. 2022లో ఒక కార్యక్రమంలో ఆయన భగవద్గీతను జిహాద్‌తో పోల్చడం ద్వారా తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. ఆయన దానిపై వివరణ కూడా ఇచ్చారు.

# రాహుల్ సమావేశానికి శశిథరూర్ గైర్హాజరు



**న్యూ ఢిల్లీ :**కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ వ్యవహారం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూనే.. ప్రధాని మోదీ, ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో సొంత పార్టీపై తీవ్ర విమర్శలు చేస్తూ, పార్టీ సమావేశాలకు దూరంగా ఉంటూ నిత్యం హెడ్‌లైన్స్‌లో నిలుస్తున్నారు. తాజాగా థరూర్ మరోసారి వార్తల్లో నిలిచారు.ఇవాళ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన పార్టీ సమావేశానికి థరూర్ డుమ్మా కొట్టారు. లోక్‌సభ శీతాకాల సమావేశాలు వచ్చే వారం ముగియనున్న నేపథ్యంలో పార్టీ పనితీరును సమీక్షించేందుకు, సభలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు నేడు రాహుల్ గాంధీ కాంగ్రెస్ ఎంపీలతో సమావేశం నిర్వహించారు. దిల్లీ, ముంబయి, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన నగరాల్లో కాలుష్యం నిరంతరం పెరుగుతున్నందున, ఒక్కో నగరానికి విడి ప్రణాళిక అవసరమని చెప్పారు. ఊపిరితిత్తుల సమస్యలు, క్యాన్సర్ ప్రమాదం పెరుగుతోందని, ఇది జాతీయ ఆరోగ్య సంక్షోభమని రాహుల్ హెచ్చరించారు. ప్రభుత్వం%-%ప్రతిపక్షం కలిసి ఒకే వేదికపై చర్చించి, ప్రజలకు సానుకూల సందేశం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ ముఖ్యమైన భేటీకి థరూర్ హాజరు కాలేదు. ప్రస్తుతం తాను కోల్‌కతాలో ఉన్నట్లు థరూర్ ఎక్స్ వేదికగా తెలిపారు. ఇలా పార్టీ కీలక భేటీలకు థరూర్ హాజరు కాకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. నవంబర్ 30న సోనియా గాంధీ అధ్యక్షతన జరిగిన సమావేశానికి, నవంబర్ 18న ఖర్గే, రాహుల్ నేతృత్వంలో జరిగిన భేటీకి కూడా ఆయన హాజరు కాలేదు.

# కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు

## జనగణనకు నిధుల కేటాయింపు



**న్యూ ఢిల్లీ :** ప్రధాన నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర క్యాబినెట్ (శుక్రవారం) కీలక నిర్ణయాలు తీసుకుంది. అందులో ముఖ్యమైనది జనగణన కోసం నిధులు కేటాయించడం. ఈ సారి జనగణన కోసం కేటాయించిన రూ.11,718 కోట్ల బడ్జెట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 2027లో రెండు విడతల్లో జనగణన జరగనుంది. అయితే ఈసారి డిజిటల్ టెక్నాలజీ ని ఉపయోగించి జనగణన చేపట్టనున్నారు. కాగా ఇలా డిజిటల్ టెక్నాలజీతో జనగణన చేపట్టడం ఇదే తొలిసారి.బొగ్గు గనుల్లో సంస్కరణలకు కూడా కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అదేవిధంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు కూడా క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. పూజ్య బాపు గ్రామీణ ఉపాధి హామీ పథకంగా ఆ పథకం పేరును మార్చింది. అదేవిధంగా ఈ పథకం కింద పని దినాలను 100 నుంచి 120కి పెంచింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు.

# సీఎం మార్పు ఊహాగానాల వేళ విందు రాజకీయాలు



**కర్ణాటక:** రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. గత కొన్ని రోజులుగా కర్ణాటకలో నాయకత్వ మార్పు ఊహాగానాలు ఊపందుకున్న విషయం తెలిసిందే. ఈ ఊహాగానాల వేళ విందు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఇటీవలే సీఎం, డిప్యూటీ సీఎం ఇద్దరూ ఒకరింటికి ఒకరు వెళ్లి బ్రేక్‌ఫాస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులకు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ () డిన్నర్ పార్టీ ఇవ్వడం ఆసక్తికరంగా మారింది.బేలాలో పార్టీ నేత ప్రవీణ్‌కు చెందిన ఫామ్ హౌస్‌లో గురువారం రాత్రి జరిగిన ఈ విందు భేటీలో దాదాపు 30 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ), పలువురు మంత్రులు పాల్గొన్నట్లు తెలుస్తోంది. బీజేపీ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బర్ కూడా పాల్గొన్నట్లు సమాచారం. అంతకుముందు సీఎం సిద్ధరామయ్య కూడా పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులతో డిన్నర్ చేయడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు. ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాల వేళ సీఎం, డిప్యూటీ సీఎం ఇలా వేర్వేరు డిన్నర్ మీట్‌లు రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి.

# గోవా నైట్‌క్లబ్ విషాదం మరవకముందే ఒడిశా బార్‌లో భారీ అగ్నిప్రమాదం





**గోవా :**నైట్‌క్లబ్ విషాదం మరవకముందే ఒడిశా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజధాని భువనేశ్వర్)లోని ఓ బార్‌లో శుక్రవారం ఉదయం మంటలు చెలరేగాయి. కాసేపటికే మంటల తీవ్రత పెరిగి.. ఆ ప్రాంతాన్ని దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.నగరంలో జనసాంద్రత ఎక్కువగా ఉన్న సత్యవిహార్ ప్రాంతంలో శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. మం టలు పెద్ద ఎత్తున ఎగసిప డుతుండటంతో అప్రమత్తమైన స్థానికులు అధికారులకు సమాచారం అంది ంచారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు సమీప భవనాలకు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. తీవ్రంగా శ్రమించి మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా వెల్లడికాలేదు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉంటాయని అధికారులు భావిస్తున్నారు.ఈ మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఆదివారం తెల్లవారుజామున గోవాలోని అర్పోరా నైట్‌క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనలో 25 మంది మరణించారు. అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటన మరకవముందే ఇప్పుడు ఒడిశా బార్‌లో ప్రమాదం ఆందోళన కలిగిస్తోంది.

# జనజీవన స్రవంతిలోకి మరో 10 మంది నక్సలైట్‌లు


ఆపరేషన్ ఖగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం నక్సలిజం నిర్మూలనకు పూనుకున్నప్పటి నుంచి ఎంతో మంది నక్సలైట్‌లు ఎన్‌కౌంటర్లలో మరణించారు. అదేవిధంగా భారీ సంఖ్యలో నక్సల్స్ విడతల వారీగా లొంగిపోతున్నారు. తాజాగా ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో మరో 10 మంది నక్సైట్‌లు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు.ఈ విషయాన్ని బస్తర్ ఐజీ పీ సుందర్‌రాజ్ మీడియాకు వెల్లడించారు. బస్తర్ రీజియన్‌లో నక్సలిజాన్ని రూపుమాపి, అభివృద్ధికి బాటలు వేయడం కోసం తమ ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఇందుకోసం భద్రతా బలగాలు పలు ఆపరేషన్‌లు చేపడుతున్నాయని అన్నారు. ఫలితంగా పెద్ద సంఖ్యలో నక్సలైట్‌లు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలుస్తున్నారని చెప్పారు.ఇవాళ కూడా 10 మంది నక్సలైట్‌లు ఆయుధాలతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారని తెలిపారు. శుక్రవారం లొంగిపోయిన 10 మంది నక్సలైట్‌లపై రూ.33 లక్షల రివార్డులు ఉన్నాయని చెప్పారు.

# మెస్సీ మానియా హైదరాబాద్‌కు సాకర్ స్టార్



హైదరాబాద్, ఆట ప్రతినిధి: అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీభారత పర్యటనకు భారీ స్థాయిలో రంగం సిద్ధమైంది. జీవోఏటీ టూర్‌లో భాగంగా ఈనెల 13న మెస్సీ తొలుత కోల్‌కతాకు రానున్నాడు. మెస్సీకి ఉన్న ఆదరణను ద ృష్టిలో పెట్టుకుని దేశంలో కోల్‌కతాతో పాటు దక్షిణాన హైదరాబాద్, పశ్చిమాన ముంబై, ఉత్తరాన ఢిల్లీలో పర్యటన ఖరారైంది. మొదట కోల్‌కతా పర్యటనలో మెస్సీ తన పేరిట ఏర్పాటు చేసిన 70 అడుగుల ఎత్తైన విగ్రహాన్ని వర్చువల్‌గా ఆవిష్కరించనున్నాడు. ఆ తర్వాత యువ భారతి ఫుట్‌బాల్ స్టేడియంలో పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ, బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్‌ఖాన్, క్రికెట్ దిగ్గజం సౌరవ్ గంగూలీతో కలిసి మెస్సీ ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడనున్నాడు.ఆ తర్వాత సాయంత్రం హైదరాబాద్ చేరుకోనున్న ఈ స్టాకర్ స్టార్ రాత్రి 7 గంటలకు ఉప్పల్ రాజీవ్‌గాంధీ స్టేడియంలో సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి ఫుట్‌బాల్ మ్యాచ్ ఆడుతాడు. ఫలక్‌నుమాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిక చేసిన అతిథులతో కలిసి మెస్సీ గడపనున్నాడు. ఈనెల 14న ముంబైలో క్రికెట్ క్లబ్ ఆఫ్ ఇండియా స్టేడియంలో పాడెల్ కప్, సెలెబ్రిటీలతో కలిసి సాకర్ మ్యాచ్, వాంఖడే స్టేడియంలో చారిటీ ఫ్యాషన్ షోలో మెస్సీ అభిమానులను అలరించనున్నాడు.ముంబై నుంచి 15న ఢిల్లీకి చేరుకోనున్న మెస్సీ..ప్రధాని నరేంద్రమోదీతో భేటీ కానున్నాడు. సాయంత్రం అరుణ్‌జైట్లీ స్టేడియంలో మినర్వా అకాడమీ ప్లేయర్ల సన్మానంలో పాల్గొననున్నాడు. మెస్సీ భారత పర్యటనను కోల్‌కతా కు చెందిన శతద్రు దత్తా ప్రధాన ప్రమోటర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇదిలా ఉంటే హైదరాబాద్‌లో జరిగే ఈవెంట్ కోసం ఇప్పటికే టికెట్లను డిస్ట్రిక్(జొమాటో) యాప్‌లో కొనుగోలుకు ఉంచారు. రూ 2వేల నుంచి మొదలుకుని 30 వేలుగా టికెట్ల ధరలు నిర?యించారు.ఒక్క ఫొటోకు 10 లక్షలుహైదరాబాద్ పర్యటనలో భాగంగా మెస్సీ సాకర్ ఫ్యాన్స్‌ను అలరించనున్నాడు. మెస్సీతో ప్రత్యేకంగా ఫొటో దిగాలనుకునే వారు రూ.10లక్షలు చెల్లించి అవకాశాన్ని సొంతం చేసుకోవచ్చని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇందుకోసం 100 ప్రత్యేకమైన స్లాట్‌లను ఏర్పాటు చేశారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే సాకర్ మ్యాచ్‌లో సహచర ప్లేయర్లు రోడ్రిగో డీ పాల్, లుయిస్ సురెజ్‌తో కలిసి మెస్సీ బరిలో దిగనున్నాడు. 20నిమిషాలు జరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో సింగరేణి ఆర్ఆర్-9 టీమ్, మెస్సీ ఆల్‌స్టార్స్ తలపడనున్నాయి. షూటౌట్ సెగ్మెంట్‌లో పిల్లలకు మెస్సీ మెళకువలు నేర్పించనున్నాడు. ఉప్పల్ స్టేడియంలో మ్యూజికల్ కన్సర్ట్ ఉంటుందని నిర్వాహకులు పేర్కొన్నారు. రాత్రికి హైదరాబాద్‌లో బస చేసే మెస్సీ..ఆదివారం ముంబైకి బయల్దేరి వెళ్లనున్నాడు.

# అమల్లోకి కొత్త కార్మిక చట్టాలు



కేంద ప్రభుత్వం ఇటీవల కొత్త కార్మిక సంస్కరణలను తీసుకొచ్చిన విషయం తెలిసిందే. పాత వాటిని పునరుద్ధరించి కొత్త వాటిని ప్రవేశపెట్టింది. వీటి వల్ల అన్ని రంగాల్లోని ఉద్యోగులకు ఆర్థిక, సామాజిక భద్రత లభించనుంది. గిగ్ వర్కర్లకు కూడా ఇవి వర్తించనున్నాయి. పాత వాటిల్లో మార్పులు చేసి కొత్తగా తెచ్చిన నాలుగు కార్మిక కోడ్‌లలో అనేక అంశాలపై ఉద్యోగుల్లో ఆందోళన నెలకొంది. ఈ లేబర్ కోడ్‌లలో ఉద్యోగి జీతం నుంచి పీఎఫ్, ఇతర వెల్‌ఫేర్ స్కీమ్స్‌కు ఎక్కువ మొత్తంలో వాటా వెళ్లేలా నిబంధనలు ఉన్నాయని కొంతమందిలో అయోమయం నెలకొంది. దీని వల్ల టేక్ హోమ్ శాలరీ తగ్గుతుందనే వార్తలు వస్తున్నాయి. దీంతో కార్మిక శాఖ తాజాగా క్లారిటీ ఇచ్చింది.కొత్త కార్మిక సంస్కరణల వల్ల టేక్ హోమ్ శాలరీలో ఎలాంటి మార్పులు ఉండవని కార్మికశాఖ తెలిపింది. ఈ మేరకు తన ఎక్స్ అకౌంట్‌లో ఒక పోస్ట్ పెట్టింది. ఈపీఎఫ్‌కి సంబంధించి చట్టబద్ద వేతన పరిమితి రూ.15 వేలుగానే ఉంది. దీనిపై కొత్త లేబర్ కోడ్‌ల ప్రభావం అసలు ఉండదని స్పష్టతనిచ్చింది. రూ.15 వేల పరిమితికి మంచి మీరు కాంట్రిబ్యూట్ చేసుకోవాలంటే అది మీ వ్యక్తిగత విషయమని తెలిపింది. కంపెనీలు తప్పనిసరిగా ఈ పరిమితిని అమలు చేయాల్సిన అవసరం కూడా లేదంది. ఉద్యోగి, కంపెనీ మధ్య మ్యూచువల్ అండర్‌స్టాడింగ్‌ను బట్టి పెంచుకోవాలా.. వద్దా అనేది సొంత నిర?యమని చెప్పుకొచ్చింది. దీని వల్ల మీ టేక్ హోమ్ శాలరీలో ఎలాంటి మార్పులు లేవని పేర్కొంది.నెలకు రూ.60 వేల శాలరీ మీకు వస్తుదనుకున్నాం. పాత చట్టాల ప్రకారం ఈపీఎఫ్ ఉద్యోగి వాటా రూ.1800, కంపెనీ వాటా రూ.1800 పోతే రూ.56,400 టేక్ హోమ్ శాలరీ అందుతుంది. అయితే కొత్త లేబర్ కోడ్‌ల ప్రకారం ఈపీఎఫ్ గరిష్ట వేతన పరిమితిలో ఎలాంటి మార్పులు చేయలేదు. దీని వల్ల మీకు పాత విధానం ద్వారానే టేక్ హోమ్ శాలరీలో ఎలాంటి మార్పులు ఉండవని కార్మికశాఖ స్పష్టం చేసింది. దీంతో ఉద్యోగులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది.

# టీ20 ప్రపంచకప్ టికెట్ల సేల్ షురూ చేసిన ఐసీసీ



టీ20 వరల్డ్ కప్ 2026 కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, ఈ మెగా టోర్నీకి సంబంధించి ఒక విచిత్రమైన పరిస్థితి నెలకొంది. ఒకవైపు టికెట్ల అమ్మకాలు మొదలైనప్పటికీ, మరోవైపు ఈ మ్యాచ్‌లను టీవీలో లేదా డిజిటల్‌గా ఎక్కడ ప్రసారం చేస్తారో ఇంకా స్పష్టత రాలేదు.ప్రసారకర్త విషయంలో గందరగోళం: సాధారణంగా వరల్డ్ కప్ వంటి పెద్ద టోర్నీలకు ప్రసారకర్తలు ముందుగానే ఖరారవుతారు. కానీ, 2026 టీ20 వరల్డ్ కప్ ప్రసార హక్కులకు సంబంధించి ఇంకా ఎటువంటి అప్‌డేట్ లేదు. భారీ మొత్తాన్ని డిమాండ్ చేయడం వల్ల జియోహాట్‌స్టార్ వెనక్కి తగ్గినట్లు సమాచారం. ఐసీసీ ఇంకా కొత్త ప్రసారకర్తను ఖరారు చేయాల్సి ఉంది.రూ. 100 కే టికెట్లు బుకింగ్ షురూ: ప్రసారకర్త విషయంలో సందిగ్ధత ఉన్నప్పటికీ, ఐసీసీ మాత్రం అభిమానులకు శుభవార్త చెప్పింది. టికెట్ల బుకింగ్‌ను అధికారికంగా ప్రారంభించింది. ఒక బర్గర్ ధర కంటే తక్కువకే, అంటే భారతదేశంలో టికెట్ ధరలు కేవలం రూ. 100 (సుమారు %వి%1.11) నుంచి ప్రారంభమవుతున్నాయి. శ్రీలంకలో ఇవి 1,000 నుంచి మొదలవుతాయి.బుకింగ్ ఎలా చేసుకోవాలి?:తమకు నచ్చిన మ్యాచ్, వెన్యూ లేదా టీమ్ ఆధారంగా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. 'బుక్ మై షో' టికెటింగ్ పార్ట్‌నర్‌గా ఉండే అవకాశం ఉంది.3. టోర్నీ విశేషాలు:ఈ టోర్నీకి భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. మొత్తం 8 స్టేడియాల్లో మ్యాచ్‌లు జరుగుతాయి. 2026 ఫిబ్రవరి 7న టోర్నీ ప్రారంభం కానుంది. ముంబై వేదికగా జరిగే తొలి మ్యాచ్‌లో భారత్, అమెరికా తో తలపడనుంది. మొత్తం 20 జట్లను 4 గ్రూపులుగా విభజించారు. భారత్.. పాకిస్థాన్, యూఎస్ఏ, నెదర్లాండ్స్, నమీబియా జట్లతో ఒకే గ్రూపులో ఉంది.ఒక్కమాటలో చెప్పాలంటే, టీవీలో మ్యాచ్ ఎక్కడ చూడాలో తెలియకపోయినా, మైదానంలో చూసేందుకు మాత్రం తక్కువ ధరకే టికెట్లు అందుబాటులోకి వచ్చేశాయి!

# కస్టమర్లకు ఊరట వడ్డీ రేట్లు తగ్గించిన ఈ ఐదు బ్యాంకులు



ఆర్బీఐ ఇటీవల రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన విషయం తెలిసిందే. జీడీపీ వ ృద్ధి, ద్రవ్యోల్బణం తగ్గిన క్రమంలో వడ్డీ రేట్లను తగ్గిస్తూ ప్రజలకు తీపికబురు అందించింది. దీంతో బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి. 5 బ్యాంకులు తాజాగా నిర?యం తీసుకున్నాయి.రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రెపో రేటును 5.50 శాతం నుంచి 5.25 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. 25 బేసిస్ పాయింట్లను తగ్గిస్తూ తన సమావేశంలో నిర?యం తీసుకుంది. దీని వల్ల బ్యాంకులు కూడా లోన్లు, ఫిక్స్ డ్ డిపాజిట్లపై వడ్డీ రేటును సవరించాల్సి ఉంటుంది. దీంతో బ్యాంకులన్నీ వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి.రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రెపో రేటును 5.50 శాతం నుంచి 5.25 శాతానికి తగ్గించిన విషయం తెలిసిందే. 25 బేసిస్ పాయింట్లను తగ్గిస్తూ తన సమావేశంలో నిర?యం తీసుకుంది. దీని వల్ల బ్యాంకులు కూడా లోన్లు, ఫిక్స్ డ్ డిపాజిట్లపై వడ్డీ రేటును సవరించాల్సి ఉంటుంది. దీంతో బ్యాంకులన్నీ వడ్డీ రేట్లను తగ్గిస్తున్నాయి.ప్రస్తుతం ఐదు బ్యాంకులు ఆర్బీఐ నిర?యానికి అనుకూలంగా వడ్డీ రేట్లను తగ్గించి కస్టమర్లకు ఉపశమనాన్ని కలిగించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా లింక్డ్ లెండింగ్ రేటను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీని వల్ల అది 8.30 శాతం నుంచి 8.10కి పడిపోయింది. డిసెంబర్ 5 నుంచి ఈ రేట్లను అమల్లోకి తెచ్చింది.ప్రస్తుతం ఐదు బ్యాంకులు ఆర్బీఐ నిర?యానికి అనుకూలంగా వడ్డీ రేట్లను తగ్గించి కస్టమర్లకు ఉపశమనాన్ని కలిగించాయి. బ్యాంక్ ఆఫ్ ఇండియా లింక్డ్ లెండింగ్ రేటను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీని వల్ల అది 8.30 శాతం నుంచి 8.10కి పడిపోయింది. డిసెంబర్ 5 నుంచి ఈ రేట్లను అమల్లోకి తెచ్చింది.ఇక ఇండియన్ బ్యాంక్ కూడా లెండింగ్ రేటను 8.20 శాతం నుంచి 7.95కి తగ్గించింది. ఇక మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బెస్ట్ లెండింగ్ రేటును 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. డిసెంబర్ 6 నుంచి అమల్లోకి తెచ్చింది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా వడ్డీ రేట్లను 8.15 నుంచి 7.90 శాతానికి తగ్గించింది. డిసెంబర్ 6 నుంచి వీటిని అమలు చేస్తోంది.ఇక ఇండియన్ బ్యాంక్ కూడా లెండింగ్ రేటను 8.20 శాతం నుంచి 7.95కి తగ్గించింది. ఇక మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బెస్ట్ లెండింగ్ రేటును 5 బేసిస్ పాయింట్లు తగ్గించింది. డిసెంబర్ 6 నుంచి అమల్లోకి తెచ్చింది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా కూడా వడ్డీ రేట్లను 8.15 నుంచి 7.90 శాతానికి తగ్గించింది. డిసెంబర్ 6 నుంచి వీటిని అమలు చేస్తోంది.కరూర్ వైశ్యా బ్యాంక్ కూడా ఆర్బీఐ నిర?యంతో %వీజూ=%ను 10 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర?యం తీసుకుంది. 9.55 నుంచి 9.45 శాతానికి తగ్గించింది. డిసెంబర్ 7 నుంచి కొత్తవి అమల్లో ఉన్నాయిప. అటు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కూడా వడ్డీ రేట్లను తగ్గించి డిసెంబర్ 6 నుంచి అమలు చేస్తోంది.కరూర్ వైశ్యా బ్యాంక్ కూడా ఆర్బీఐ నిర?యంతో %వీజూ=%ను 10 బేసిస్ పాయింట్లు తగ్గిస్తూ నిర?యం తీసుకుంది. 9.55 నుంచి 9.45 శాతానికి తగ్గించింది. డిసెంబర్ 7 నుంచి కొత్తవి అమల్లో ఉన్నాయిప. అటు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కూడా వడ్డీ రేట్లను తగ్గించి డిసెంబర్ 6 నుంచి అమలు చేస్తోంది.బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించడంతో కస్టమర్లకు లోన్లపై వడ్డీ రేటు తగ్గనుంది. దీని వల్ల ఈఎంఐలు కూడా తగ్గుతున్నాయి. అలాగే కొత్త తీసుకునే లోన్లపై వడ్డీ రేట్లు తగ్గుతుంది.బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గించడంతో కస్టమర్లకు లోన్లపై వడ్డీ రేటు తగ్గనుంది. దీని వల్ల ఈఎంఐలు కూడా తగ్గుతున్నాయి. అలాగే కొత్త తీసుకునే లోన్లపై వడ్డీ రేట్లు తగ్గుతుంది.

# వాళ్లిద్దరి ఫామ్ ఆందోళనకరంగానే ఉంది కానీ




టీమిండియా టీ20 కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్, వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్.. గత కొద్ది కాలంగా ఫామ్ లేమితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సౌతాఫ్రికాతో జరిగిన రెండు టీ20ల్లోనూ పేలవ ప్రదర్శనే కనబర్చారు. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20లో సూర్య 5, గిల్ 0 పరుగులకే ఔటయ్యారు. వీరిద్దరి ఫామ్‌పై విమర్శలు వస్తున్న నేపథ్యంలో టీమిండియా సహాయ కోచ్ ర్యాన్‌టెన్ డస్కాటే.. కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఆస్ట్రేలియా పర్యటన చివరిలో గిల్ మనస్తత్వంలో మంచి మార్పులే వచ్చాయి. ప్రస్తుత సిరీస్‌లో గిల్ ఔట్ అయిన విధానానికి నేను పెద్దగా ఆందోళన చెందను. ఎందుకంటే తొలి టీ20లో మేమే ఆటగాళ్లను పవర్ ప్లేలో దూకుడుగా ఆడమని చెప్పాం. అయితే కటక్‌లో బ్యాటర్లకు అనుకూలించే పిచ్ కాదు. కాబట్టి ఆ మ్యాచులో గిల్ ఆట గురించి పెద్దగా మాట్లాడను. ఇక రెండో టీ20 విషయానికొస్తే.. ఈ 20 ఇన్నింగ్స్‌లో అతడు 12 సార్లు మూడో స్థానంలో, 8 సార్లు నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కి దిగాడు. వీటిల్లో పాకిస్తాన్ మీద చేసిన 47 పరుగులు, ఆస్ట్రేలియాపై సాధించిన 39 పరుగులు మినహా.. ఇంకా చెప్పుకో దగ్గ ప్రదర్శనలు అయితే లేవు. వీటిల్లో కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా లేకపోవడం గమనార్హం. సౌతాఫ్రికాతో జరిగిన కటక్ టీ20లో 12 పరుగులు, ముల్లాన్‌పూర్‌లో జరిగిన రెండో టీ20లో కేవలం 5 పరుగులు మాత్రమే చేసి నిరాశపర్చాడు.ఇది కూడా సూర్య ప్రదర్శనపై ప్రభావం చూపుతుందని అభిమానులు విశ్లేషిస్తున్నారు. ప్రతిష్మా'త్మక టీ20 వరల్డ్ కప్ సమీపిస్తోన్న నేపథ్యంలో సూర్య వరుస వైఫల్యాలు టీమిండియాను కలవరపెడుతోంది. స్కై వీలైనంత త్వరగా ఫామ్ అందుకుని జట్టుకు కోరుకుంటున్నారు.బ్యాటర్ ఫామ్‌లో లేనప్పుడు మంచి బంతులకు కూడా కొన్నిసార్లు అలా జరుగుతుంది' అని ర్యాన్‌టెన్ అన్నాడు.ఆ నమ్మకం మాకుంది'గిల్ ఐపీఎల్‌లో దాదాపు 800 పరుగులు చేశాడు. మాకు అతడిపై నమ్మకం ఉంది. సూర్య కుమార్ విషయంలో కూడా అదే ద ృక్పథంతో ఉన్నాం. కెప్టెన్సీ పాత్రల విషయంలో మా ప్రణాళికలో ఇప్పటికే చాలా దూరం వెళ్లాం. నాణ్యమైన ఆటగాళ్లు, కెప్టెన్లకు మనం మద్దతు ఇవ్వాలి. బయటి నుంచి చూస్తే వాళ్ల పరిస్థితి, ఫామ్ కాస్త ఆందోళనకరంగానే కనిపిస్తుంది. కానీ వారు తిరిగి పుంజుకుంటారని మాకు ఆ ఇద్దరి విషయంలో పూర్తి విశ్వాసం ఉంది' అని ర్యాన్‌టెన్ వెల్లడించాడు.

# ఆర్‌బీఐ మరో శుభవార్త తగ్గనున్న ఛార్జీలు ప్రజలకు బిగ్ రిలీఫ్



బ్యాంకింగ్ వినియోగదారులకు మేలు చేకూర్చేలా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిరంతరం కొత్త నిర?యాలు తీసుకుంటోంది. ఈ మేరకు ప్రజలకు మరో శుభవార్త తెలపనుంది. బ్యాంక్ అకౌంట్ల ఉన్నవారితో పాటు లోన్లు తీసుకునే వారికి ఊరట కల్పించింది. ఈ మేరకు త్వరలో అన్ని బ్యాంకులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇకపై అన్ని బ్యాంకులు ఏదైనా సర్వీస్‌కు ఒకే ఫీజు వసూలు చేసేలా ఆర్‌బీఐ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ విషయమై అన్ని బ్యాంకులతో కీలక చర్చలు జరుపుతోంది. త్వరలోనే ఆర్‌బీఐ ఒక సర్వీస్‌కు అన్ని బ్యాంకులు ఒకేలా ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేసేలా కీలక మార్పులు అమల్లోకి తీసుకురానుందని తెలుస్తోంది.అన్నీ బ్యాంకుల్లో ఒకే ఫీ ఇప్పటివరకు బ్యాంకింగ్ సేవలు, లోన్లకు ప్రాసెసింగ్, ఏటీఎం, ట్రాన్సక్షన్, మెయింటనెన్స్, ఇతర ఫీజలు లాంటివి ఒక్కో బ్యాంక్ ఒక్కోలా వసూలు చేస్తున్నాయి. కొన్ని బ్యాంకులు తక్కువ ఫీజుతో సేవలు అందిస్తుండగా.. మరికొన్ని బ్యాంకులు అధిక మొత్తంలో కలెక్ట్ చేస్తున్నాయి. బ్యాంకింగ్ వినియోగదారులకు మెరుగైన సేవలు, పారదర్శకత తెచ్చేందుకు అన్ని బ్యాంకుల్లో ఒకే రకంగా ఫీజులు ఉండేలా కొత్త విధానాలు అమల్లోకి రానున్నాయి. ఒక్కొ బ్యాంక్ ఒక్కోలా ఫీజు వసూలు చేయడం వల్ల ప్రజలు పోల్చి చూసుకోవడం కూడా కష్టంగా మారింది. అంతేకాకుండా ఒక సేవ కోసం వివిధ పేర్లతో వివిధ మార్గాల్లో బ్యాంకులు కస్టమర్ల నుంచి అధిక ఫీజు వసూలు చేస్తున్నాయి. దీని వల్ల కస్టమర్లు పెద్ద మొత్తంలో ఫీజులు చెల్లించాల్సి వస్తోంది. వీటి భారం తగ్గించేందుకు అన్నీ బ్యాంకులు ఒకేలా వసూలు చేసేలా ఏకీక ృత విధానం ఆర్‌బీఐ తీసుకురానుందని సమా చారం. త్వరలోనే దీనిపై ప్రకటన వెలువడే అవకాశముంది.త్వరలోనే మార్గదర్శకాలుఇప్పటివరకు ప్రాసెసింగ్, ఇతర ఫీజులకు సంబంధించి ఒక విధానం లేకపోవడం వల్ల బ్యాంకులు ఇష్టారీతిగా కస్టమర్ల నుంచి వసూలు చేస్తున్నాయి. అదనపు ఛార్జీల వల్ల కస్టమర్లు నష్టపోతున్నారు. అదే ఒకే విధమైన ఫీజులు అమల్లోకి వస్తే బ్యాంకింగ్ వినియోగదారులకు లాభం జరుగనుంది. ఏ సేవకు ఎంత ధర అనేది కస్టమర్లకు కూడా తెలుస్తుంది. దీంతో వేరే బ్యాంకుతో పోల్చి చూసుకోవాల్సిన పని కూడా ఉండదు. బ్యాంకులతో చర్చలు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే దీనిపై ఆర్‌బీఐ నుంచి మార్గదర్శకాలు వస్తాయని చెబుతున్నారు.

# డాడీ’ కంటే ముందే అల్లు అర్జున్ సినిమాల్లో నటించారు



ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో ఐకాన్ స్టార్‌గా వెలుగొందుతున్న హీరో అల్లు అర్జున్. ‘పుష్ప’ సినిమాతో జాతీయ అవార్డు గెలుచుకుని, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. అయితే, ఆయన కెరీర్ ప్రారంభంలో హీరోగా ఎంట్రీ ఇవ్వకముందు, మెగాస్టార్ చిరంజీవి సినిమాలో ఒక డాన్సర్ పాత్రలో కనిపించారు. అదే ‘డాడీ’ సినిమా. ఆ సినిమాతోనే అందరి ద ృష్టిని ఆకర్షించారు బన్నీ. అయితే, అంతకంటే ముందే అర్జున్ రెండు సినిమాల్లో నటించాడని చాలామందికి తెలియదు. ఇంతకీ డాడీ సినిమా కంటే ముందే బన్నీ కనిపించిన సినిమాలేవో చూద్దాం.డాడీ కంటే ముందు.అల్లు అర్జున్ పూర్తి స్థాయి హీరోగా 2003లో ‘గంగోత్రి’ సినిమాతో పరిచయమయ్యారు. ఆ సినిమా కంటే ముందు, 2001లో వచ్చిన చిరంజీవి సినిమా ‘డాడీ’లో ఒక చిన్న డాన్స్ బిట్ చేశారు. అయితే, ఈ రెండు సినిమాల కంటే ముందు కూడా ఆయన బాల నటుడిగా రెండు సినిమాల్లో కనిపించారు. 1985లో వచ్చిన చిరంజీవిగారి ‘విజేత’ సినిమాలో బాల నటుడిగా బన్నీ సినిమా కెరీర్ మొదలైంది. ఆ తర్వాత 1983లో వచ్చిన మరో గొప్ప సినిమా ‘స్వాతిముత్యం’లో కూడా బన్నీ బాల నటుడిగా కనిపించారు. ఈ రెండు సినిమాలు ఆయనకు నటుడిగా మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఆ తర్వాత దాదాపు 15 ఏళ్ల విరామం తీసుకున్న అల్లు అర్జున్, మళ్లీ ‘డాడీ’ సినిమాలో కనిపించారు.చిరంజీవి మాటతోనే డాడీలో ఛాన్స్!‘డాడీ’ సినిమాలో బన్నీ డాన్స్ చేయడం చాలా యాద ృఛికంగా జరిగింది. ముందుగా ప్లాన్ చేయకుండా, అనుకోకుండా ఆ సినిమాలో నటించాల్సి వచ్చిందని బన్నీ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. “ఆ సమయంలో నేను పూర్తిగా డిస్కోటిక్ ప్రియుడిని. ‘డాడీ’ సినిమా షూటింగ్ జరుగుతుండగా, చిరంజీవిగారు నన్ను పిలిచి, ‘ఒక చిన్న డాన్స్ బిట్ చేస్తావా?’ అని అడిగారు. నేను ఆయన మాటలను కాదనలేకపోయా. అలా ఊహించని విధంగా ‘డాడీ’ సినిమాలో డాన్సర్‌గా కనిపించాను” అని అల్లు అర్జున్ తెలిపారు.ఆ సినిమాలో బన్నీ వేసిన క్రేజీ డాన్స్ స్టెప్పులకు చిరంజీవి కూడా ఫిదా అయ్యారు. అక్కడున్నవారంతా ఆశ్చర్యపోయి చప్పట్లతో హోరెత్తించారు. ఈ చిన్న సీన్‌లో ఉన్న కొద్ది సమయం కూడా బన్నీ తన అదుతేమైన డాన్సుతో మెప్పించారు. ఆ తర్వాత రెండేళ్లకే ‘గంగోత్రి’ సినిమాతో హీరోగా పరిచయం అయ్యారు.బాల నటుడిగా అడుగుపెట్టి, డాన్సర్‌గా మెగాస్టార్ ఆశీస్సులతో మెరిసి, ఆ తర్వాత ఐకాన్ స్టార్‌గా ఎదిగిన అల్లు అర్జున్ ప్రయాణం.. సినిమా రంగంలో టాలెంట్, హార్డ్ వర్క్‌కు బెస్ట్ ఎంగ్జామ్?పుల్?. ప్రస్తుతం బన్నీ అట్లీ దర్శకత్వంలో తన తదుపరి సినిమా కోసం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్నారు

# కొత్త లగ్జరీ కారు కొన్న హీరో శర్వానంద్.



టాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో శర్వానంద్ చేతిలో ప్రస్తుతం క్రేజీ ప్రాజెక్టులు ఉన్నాయి. ప్రస్తుతం సామజ వరగమన ఫేమ్ అబ్బరాబు దర్శకత్వంలో నారీ నారీ నడుమ మురారి సినిమా చేస్తున్నాడు శర్వా. ఇది వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు సంపత్ నంది దర్శకత్వంలో భోగి అనే పేరుతో ఓ మాస్ ఎంటర్ టైన్ చేస్తున్నాడీ ఛార్మింగ్ స్టార్. అలాగే బైకర్ సినిమా షూటింగ్ కూడా దాదాపు పూర్తయ్యింది. సినిమాల సంగతి పక్కన పెడితే తాజాగా శర్వానంద్ కొత్త కారు కొన్నాడు. సుమారు రూ. 2.5 కోట్ల విలువైన లెక్సస్ ఎల్‌ఎం 350 అనే అల్ట్రా లగ్జరీ ఎంపీవీని ఈ హీరో కొనుగోలు చేశాడు. బ్లాక్ కలర్‌లో ఉన్న ఈ లెక్సస్ ఎల్‌ఎం 350 కారు ఇప్పుడు లగ్జరీకి మారు పేరు. విమానంలోని ఫస్ట్-క్లాస్ క్యాబిన్‌ను తలపించేలా ఈ కారు ఇంటీరియర్స్ ఉంటాయి. 48 అంగుళాల భారీ ఎల్‌ఈడీ స్క్రీన్, పూర్తిగా వెనక్కి వాలే ఎయిర్‌లైన్ స్టైల్ రెక్లైనర్ సీట్లు, 23 స్పీకర్లతో కూడిన మార్క్ లెవిన్సన్ సౌండ్ సిస్టమ్ వంటి అదుతేమైన ఫీచర్లు ఈ కారులో ఉన్నాయి. ప్రయాణికుల సౌకర్యం కోసం మసాజ్ సీట్లు, చిన్న ఫ్రిజ్ వంటి సదుపాయాలు కూడా కల్పించారు. 2.5-లీటర్ పెట్రోల్-హైబ్రిడ్ ఇంజిన్‌తో ఇది రన్ అవుతుంది.శర్వానంద్‌కు లగ్జరీ కార్లంటే ఎంతో ఇష్టం. ఇప్పటికే అతని గ్యారేజీలో రేంజ్ రోవర్, బీఎండబ్ల్యూ ఐ7, ఆడి క్యూ5 వంటి ఖరీదైన లగ్జరీ కార్లు ఉన్నాయి. ఇప్పుడు లెక్సస్ ఎల్‌ఎం 350%ఎ% కారు కూడా ఈ జాబితాలో చేరింది. శర్వానంద్ తన కొత్త కారును షోరూమ్ నుంచి ఇంటికి తీసుకువెళుతున్న వీడియో ఒకటి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో సల్వార్ డ్రెస్ లో, పోనీ టెయిల్‌తో చాలా స్టైలిష్‌గా కనిపించాడు శర్వా. దీనిని చూసిన నెటిజన్లు శర్వాకు అభినందనలు, శుభాకాంక్షలు చెబుతున్నారు.

# అలాంటి సీన్స్ చేయడానికి ఓకే కానీ లిప్ లాక్ అతడికి మాత్రమే



ఇప్పుడిప్పుడే టాలీవుడ్ ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకుంటున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. తాజాగా ఓ యంగ్ బ్యూటీ చేసిన కామెంట్స్ ఇప్పుడు నెట్టింట తెగ వైరలవుతున్నాయి. బోల్డ్ సీన్స్ గురించి మాట్లాడిన ఈ అమ్మడు.. లిప్ లాక్ సీన్స్ మాత్రం చేయనుంటుంది. ఇంతకీ ఈ అమ్మడు ఎవరో తెలుసుకుందామా. ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవడానికి ట్రై చేస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. అందులో ఈ అమ్మడు ఒకరు. తెలుగు అడియన్స్ అందరూ ఆమెను ఎక్కువగా బజ్జీల పాప అని పిలుచుకుటారు. బ్యూటీకి యూత్ లో ఎక్కువగానే ఫాలోయింగ్ ఉంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకోవడానికి ట్రై చేస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. అందులో ఈ అమ్మడు ఒకరు. తెలుగు అడియన్స్ అందరూ ఆమెను ఎక్కువగా బజ్జీల పాప అని పిలుచుకుటారు. బ్యూటీకి యూత్ లో ఎక్కువగానే ఫాలోయింగ్ ఉంది. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ?ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ కుషిత కల్లపు. 2023లో ‘నీతోనే నేను’ అనే సినిమాతో సినిరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో చంగురే బంగారు రాజా, మనోహరం వంటి సినిమాల్లో నటించింది. 2024లో బాబు బుల్‌షిట్ గై అనే సినిమాలో కనిపించింది.ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ కుషిత కల్లపు. 2023లో ‘నీతోనే నేను’ అనే సినిమాతో సినిరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో చంగురే బంగారు రాజా, మనోహరం వంటి సినిమాల్లో నటించింది. 2024లో బాబు (బుల్‌షిట్ గై) అనే సినిమాలో కనిపించింది.ఇటీవలే రాజ్ తరుణ్ సరసన చిరంజీవ చిత్రంలో నటించింది. ప్రస్తుత 3 రోజెస్ అనే వెబ్ సిరీస్ చేసేందుకు రెడీ అయ్యింది. ఈ సిరీస్ ను డైరెక్టర్ మారుతి క్రియేటర్ గా వ్యహరించగా. నిర్మించారు. మాగీ దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సిరీస్ ప్రమోషనల్ కార్యక్రమాల్లో పాల్గొంటుంది. ఇటీవలే రాజ్ తరుణ్ సరసన చిరంజీవ చిత్రంలో నటించింది. ప్రస్తుత 3 రోజెస్ అనే వెబ్ సిరీస్ చేసేందుకు రెడీ అయ్యింది. ఈ సిరీస్ ను డైరెక్టర్ మారుతి క్రియేటర్ గా వ్యహరించగా.. నిర్మించారు. మాగీ దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సిరీస్ ప్రమోషనల్ కార్యక్రమాల్లో పాల్గొంటుంది. బోల్డ్ సీన్స్ చేయడానికి రెడీగా ఉన్నారా అని యాంకర్ అడగ్గా.. లిప్ లాక్ సీన్స్ మాత్రం చేయనని.. బోల్డ్ సీన్స్ చేసేందుకు ఓకే అని చెప్పుకొచ్చింది. లిప్ లాక్స్ కి ఇంట్లో వాళ్లు ఒప్పుకోరని, తనకి కూడా అలాంటివి చేయడం ఇష్టం లేదని చెప్పుకొచ్చింది. బోల్డ్ సీన్స్ చేయడానికి రెడీగా ఉన్నారా అని యాంకర్ అడగ్గా.. లిప్ లాక్ సీన్స్ మాత్రం చేయనని.. బోల్డ్ సీన్స్ చేసేందుకు ఓకే అని చెప్పుకొచ్చింది. లిప్ లాక్స్ కి ఇంట్లో వాళ్లు ఒప్పుకోరని, తనకి కూడా అలాంటివి చేయడం యానిమల్ సినిమాల్లో త ృప్తి చేసిన పాత్రకు ఎంత పేరొచ్చినా తాను మాత్రం అటువంటి క్యారెక్టర్స్ చేయనని అంటుంది. భవిష్యత్తులో ఏదోక రోజు పెళ్లి చేసుకుంటానని.. తన భర్తకు మాత్రమే లిప్ లాక్ ఇస్తానని అంటుంది. ‘3 రోజెస్’ సీజన్-2 డిసెంబర్ 13వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది.యానిమల్ సినిమాల్లో త ృప్తి చేసిన పాత్రకు ఎంత పేరొచ్చినా తాను మాత్రం అటువంటి క్యారెక్టర్స్ చేయనని అంటుంది. భవిష్యత్తులో ఏదోక రోజు పెళ్లి చేసుకుంటానని.. తన భర్తకు మాత్రమే లిప్ లాక్ ఇస్తానని అంటుంది. ‘3 రోజెస్’ సీజన్-2 డిసెంబర్ 13వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కాను

# అప్పుడు న్యూస్ యాంకర్ ఇప్పుడు ఒకొక్క సినిమా రూ. 20కోట్లు



నెట్టింట సినిమా హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు వైరల్ అవ్వడం సర్వసాధారణం.. స్టార్ హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలను అభిమానులు తెగ షేర్ చేస్తూ ఉంటారు. అలాగే హీరోయిన్స్ కు సంబంది ంచిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి .నెట్టింట సినిమా హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు వైరల్ అవ్వడం సర్వసాధారణం.. స్టార్ హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలను అభిమానులు తెగ షేర్ చేస్తూ ఉంటారు. అలాగే హీరోయిన్స్ కు సంబంది ంచిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక పైన కనిపిస్తున్న అందాల భామను కనిపెట్టారా.? సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది.నెట్టింట సినిమా హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు వైరల్ అవ్వడం సర్వసాధారణం.. స్టార్ హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలను అభిమానులు తెగ షేర్ చేస్తూ ఉంటారు. అలాగే హీరోయిన్స్ కు సంబందించిన ఫోటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇక పైన కనిపిస్తున్న అందాల భామను కనిపెట్టారా.? సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది.ఈ భామ సౌత్ సినిమాల్లో పవర్ ఫుల్ హీరోయిన్ గా మారిపోయింది. ఒకదాని తర్వాత ఒకటి అదుతేమైన పాత్రలు చేస్తూ స్టార్ గా రాణిస్తుంది. అత్యధిక పారితోషికం తీసుకునే సౌత్ నటీమణులలో ఆమె ఒకరు. తెలుగు తమిళ్ సినిమాలతో పాటు ఇటీవలే బాలీవుడ్ లోకి కూడా అడుగు పెట్టింది. రీసెంట్ గా ఆమె నటించిన సినిమా ఏకంగా 1000కోట్లకు పైగా వసూల్ చేసి రికార్డ్ క్రియేట్ చేసింది. ఇంతకు ఆ చిన్నారి ఎవరంటే.ఈ భామ సౌత్ సినిమాల్లో పవర్ ఫుల్ హీరోయిన్ గా మారిపోయింది. ఒకదాని తర్వాత ఒకటి అదుతేమైన పాత్రలు చేస్తూ స్టార్ గా రాణిస్తుంది. అత్యధిక పారితోషికం తీసుకునే సౌత్ నటీమణులలో ఆమె ఒకరు. తెలుగు తమిళ్ సినిమాలతో పాటు ఇటీవలే బాలీవుడ్ లోకి కూడా అడుగు పెట్టింది. రీసెంట్ గా ఆమె నటించిన సినిమా ఏకంగా 1000కోట్లకు పైగా వసూల్ చేసి రికార్డ్ క్రియేట్ చేసింది. ఇంతకు ఆ చిన్నారి ఎవరంటే.పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నారి మరెవరో కాదు ప్రముఖ హీరోయిన్ నయనతార. సూపర్ స్టార్స్ లిస్ట్ లో నయనతార ఒకరు. ఈ స్టార్ హీరోయిన్ కు లేడీ సూపర్ స్టార్ అనే బిరుదు ఉంది. బాలీవుడ్‌లోనూ ఈ బ్యూటీకిడిమాండ్ పెరిగింది. షారుఖ్ ‘జవాన్’ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది ఈ అమ్మడు. తొలి సినిమాతోనే బాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంది. పై ఫొటోలో కనిపిస్తున్న చిన్నారి మరెవరో కాదు ప్రముఖ హీరోయిన్ నయనతార. సూపర్ స్టార్స్ లిస్ట్ లో నయనతార ఒకరు. ఈ స్టార్ హీరోయిన్ కు లేడీ సూపర్ స్టార్ అనే బిరుదు ఉంది. బాలీవుడ్‌లోనూ ఈ బ్యూటీకి డిమాండ్ పెరిగింది. షారుఖ్ ‘జవాన్’ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది ఈ అమ్మడు. తొలి సినిమాతోనే బాలీవుడ్‌లో మంచి పేరు తెచ్చుకుంది. నయనతార అసలు పేరు డయానా మరియం కురి యన్. 2003లో ‘మనసినక్కరే’ అనే మలయాళ చిత్రంతో సినీ ప్రయాణం మొదలుపెట్టింది. మలయాళంలో కొన్ని సినిమాలు చేసిన తర్వాత తెలుగు, తమిళ చిత్రాల వైపు అడుగులేసింది. ‘అయ్యా’ ఆమె తొలి తమిళ చిత్రం. 2011లో ‘శ్రీరామరాజ్యం’ సినిమాలో ఆమె నటనకుగాను ఫిలిం ఫేర్ అవార్డు ఆడుకుంది. 2011కి ముందు నయనతార క్రిస్టియన్. 2011లో క్రిస్టియన్ మతాన్ని విడిచిపెట్టి హిందూ మతాన్ని స్వీకరించి ంది.నయనతార అసలుపేరు డయానా మరియం కురియన్. 2003లో ‘మనసినక్కరే’ అనే మలయాళ చిత్రంతో సినీ ప్రయాణం మొదలుపెట్టింది. మలయాళంలో కొన్ని సినిమాలు చేసిన తర్వాత తెలుగు, తమిళ చిత్రాల వైపు అడుగులేసింది. ‘అయ్యా’ ఆమె తొలి తమిళ చిత్రం. ఒక్కో సినిమాకు 20 నుంచి 25 కోట్ల రూపాయలు వసూల్ చేస్తుంది. అలాగే ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ లిస్ట్‌లో దాదాపు 200 కోట్ల నికర విలువ కలిగిన ఏకైక సౌత్ నటిగా నయనతార నిలిచింది.స్టార్ కొరియోగ్రాఫర్ ప్రభుదేవ్‌ను పెళ్లి చేసుకునేందుకే ఆమె హిందూ మతంలోకి మారిందని అప్పట్లో పెద్ద చర్చ నడిచింది. కానీ వారి బంధం ఎక్కువ కాలం నిలవలేకపోయింది. నయనతార 2022లో దర్శకుడు విఘ్నేష్ శివన్‌ని పెళ్లాడింది. ఆ తర్వాత సరోగసీ ద్వారా ఇద్దరు తల్లిదండ్రులు అయ్యారు. వీరికి కవలలు. ప్రస్తుతం సౌత్ లో అత్యంత రెమ్యునరేషన్ తీసుకుంటు ంది నయనతార. ఒక్కో సినిమాకు 20 నుంచి 25 కోట్ల రూపాయలు వసూల్ చేస్తుంది. అలాగే ఫోర్బ్స్ ఇండియా సెలబ్రిటీ లిస్ట్‌లో దాదాపు 200 కోట్ల కలిగిన ఏకైక సౌత్ నటిగా నయనతార నిలిచింది.

# విన్నర్ అతనే గూగుల్ కూడా ఫిక్స్ అయ్యిపోయింది



మరికొద్ది రోజుల్లో బిగ్ బాస్ సీజన్ 9 ముగిసిపోనుంది. ఇక ఫినాలే దగ్గరపడటంతో విన్నర్ ఎవరు అవుతారన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ప్రస్తుతం హౌస్ లో కళ్యాణ్, సుమన్ శెట్టి, సంజన, తనూజ, ఇమ్మాన్యుయేల్, భరణి , డీమన్ పవన్ ఉన్నారు. ఈ ఏడుగురిలో ఈవారం ఎవరు ఎలిమినేట్ అయ్యి బయటకు వచ్చేస్తారు.? ఎవరు విన్నర్ అవుతారు .? ఎవరు రన్నర్ అవుతారన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఇప్పటికే మొదటి ఫైనలిస్ట్ గా కళ్యాణ్ పడాల నిలిచాడు. ప్రస్తుతం సెకండ్ ఫైనలిస్ట్ కోసం టాస్క్ లు జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే బిగ్ బాస్ సీజన్ మొదలైన దగ్గర నుంచి సీరియల్ బ్యూటీ తనూజ విన్నర్ అవుతుందని ప్రేక్షకులు ఊహించారు.బిగ్ బాస్ కూడా ఆమెకు సపోర్ట్ గా నిలుస్తూ వచ్చాడు. దాంతో తనుజను బిగ్ బాస్ ముద్దుబిడ్డగా ప్రేక్షకులు పిలుచుకున్నారు. ఆమె ఎం చేసిన వెనకేసుకు రావడం.. సంచలక్ గా తప్పు చేసినా కూడా పెద్దగా మందలించకపోవడంతో ప్రేక్షకులు కూడా ఆమె బిగ్ బాస్ 9 విన్నర్ అవుతుందని ఫిక్స్ అయ్యారు. కానీ ఇప్పుడు ఊహించని విధంగా రేస్ లోకి కళ్యాణ్ వచ్చాడు. టాస్క్ ల్లో సత్తా చూపిస్తున్నాడు కళ్యాణ్. అలాగే ఆట పరంగానూ కళ్యాణ్ చాలా ఇంప్రూవ్ అయ్యాడు.దాంతో ఇప్పుడు కళ్యణ్ విన్నర్ అవుతాడు అంటూ ప్రేక్షకులు అంటున్నారు. ఇదిలా ఉంటే కళ్యాణ్ విన్నర్ అని ప్రేక్షకులే కాదు గూగుల్ కూడా ఫిక్స్ అయ్యినట్టుంది. బిగ్ బాస్ సీజన్ 9 విన్నర్ ఎవరు.? అని గూగుల్ ఏఐని అడిగితే.. కళ్యాణ్ పడాల విన్నర్ అని చెప్పేసింది. దాంతో కళ్యాణ్ విన్నర్ అవ్వడం కామెంట్ చేస్తున్నారు. ఇక రన్నర్ ఎవరు అని అడిగ్గా.. తనూజ పుట్టస్వామి అని చెప్తుంది గూగుల్. మరి ఏఐ చెప్పింది నిజమో కాదు మరికొన్ని రోజుల్లో తెలిసిపోతుంది. చూడాలి ఏం జరిగుతుందో..

# విన్నర్ అతనే గూగుల్ కూడా ఫిక్స్ అయ్యిపోయింది



ప్రచార ఆరాటేం, పాపులార్టీ అంటే ఇష్టపడే దివ్వెల మాధురికి బిగ్ బాస్ షో కి సెలక్ట్ కావటం ఒక మంచి అవకాశమే అని చెప్పవచ్చు. అందుకే బిగ్ బాస్ షో లోకి మాధురి భారీ ఎక్స్ పెక్టేషన్స్ తోనే ఎంట్రీ ఇచ్చింది. ఉన్నన్ని రోజులు మాధురి కాస్త గడుసుగానే ఉంటూ తోటి పార్టిసిపెంట్స్ తో తగువులు పెట్టుకుంటూ ఉండేది. ఈ క్రమంలోనే బిగ్ బాస్ హౌస్ లో ఎక్కువ రోజులు ఆమె ఉండలేకపోయారు. చివరకు ఎలిమినేట్ అయి బయటకు వచ్చారు. అయితే బిగ్ బాస్ హౌస్‌లో దివ్వెల మాధురి గడిపిన కొద్ది రోజులకు గాను ఆమెకు భారీ రెమ్యూనరేషన్ నే ముట్టజెప్పారట. ఆమె ఉన్న కొన్ని రోజులకు రూ.9 లక్షలు ఇచ్చారట.బిగ్‌బాస్‌లో వచ్చిన డబ్బును మాదురి ఏం చేస్తుంది.దువ్వాడ శ్రీనివాస్,మాధురి జంట గత కొంత కాలంగా ఏం చేసిన సెన్సేషనల్. ఇపుడు బిగ్ బాస్ లో పార్టిసిపేట్ చేయటం కూడా మాధురికి మరింత పాపులార్టీని తీసుకువచ్చింది. ఈ పాపులార్టీతో ఆమె సేవా కార్యక్రమాలు వంటివి చేపడుతున్నారు. బిగ్ బాస్ లో తనకు వచ్చిన రెమ్యునరేషన్ డబ్బులను ఆపదలో ఉన్న వారికి దదువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి.. ఈ జంట అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలియని వారు ఉండరు.ఈ లేటు వయసు ఘాటు ప్రేమికులు సోషల్ మీడియా ఇంటర్వ్యూలు, రీల్స్, అనేక కాంట్రవర్శీలతో మస్తు ఫేమస్ అయిపోయారు. దివ్వెల మాధురి ఏ చిన్న రీల్ చేసిన, సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దానికి అబ్బో బోలెడన్ని లైక్ లు, ఎంతో మంది ఫాలోవర్సు. ఈ ఫాలోయింగ్ చూసే ఇటీవల ఆమె మా టీవీ నిర్వహిస్తున్న బిగ్ బాస్ షోకి సెలెక్ట్ అయ్యారు. కొద్ది రోజులు బిగ్ బాస్ హౌస్‌లో తన వంతు రోల్ ప్లే చేసి ఎలిమినేట్ అయి బిగ్ బాస్ హౌస్ నుంచి ఇటీవల బయటకు వచ్చేశారు. అయితే రెమ్యూనిరేషన్ ఎంత.. దాన్ని ఆమె ఏం చేస్తున్నారో తెలుసా? అయితే తెలుసుకుందాం పదండి.నం చేస్తూ వారికి అండగా నిలుస్తున్నారు. గొప్ప మనసున్న వ్యక్తిగా పేరు పొందుతున్నారు. బిగ్ బాస్ షోలో వచ్చిన పారితోషకంతో అనారోగ్యంతో ఇటీవల హాస్పిటల్ పాలైన తన అనుచరుడు లక్ష్మీనారాయణను దువ్వాడ శ్రీనివాస్ తో కలిసి ఇటీవల పరామర్శించి వైద్య ఖర్చులు నిమిత్తం రూ.30వేలు అలాగే వ్యాపార నిమిత్తం కిరాణా షాపు నడుపుకొనుటకు రూ.50 వేల నగదును అందజేశారు.అలాగే నరసన్నపేట నియోజకవర్గం అల్లాడ గ్రామంలో %ఎ%.కుమారి అనే మహిళ ప్రేగు క్యాన్సర్ తో బాధపడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నారని తెలుసుకొని ఆపరేషన్ ఖర్చుల నిమిత్తమై ఆమెకు లక్షా పదివేల రూపాయలు సహాయం అందించారు. అలాగే శ్రీకాకుళంలో నివాసం ఉంటున్న మాధురి ఏ చిన్న రీల్ చేసిన, సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన దానికి అబ్బో బోలెడన్ని లైక్ లు, ఎంతో మంది ఫాలోవర్సు. ఈ ఫాలోయింగ్ చూసే ఇటీవల ఆమె మా టీవీ నిర్వహిస్తున్న బిగ్ బాస్ షోకి సెలెక్ట్ అయ్యారు. కొద్ది రోజులు బిగ్ బాస్ హౌస్‌లో తన వంతు రోల్ ప్లే చేసి ఎలిమినేట్ అయి బిగ్ బాస్ హౌస్ నుంచి ఇటీవల బయటకు వచ్చేశారు. అయితే రెమ్యూనిరేషన్ ఎంత.. దాన్ని ఆమె ఏం చేస్తున్నారో తెలుసా? అయితే తెలుసుకుందాం కుటుంబాన్ని పరామర్శించి రూ. 20 వేలు ఆర్థిక సాయం అందించారు.అలాగే విశాఖలోని ఓ ప్రైవేట్ కాలేజీలో చదువుకుంటున్న పేద కుటుంబాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులకు కాలేజీ ఫీజ్ కట్టేందుకు కొంత ఆర్థిక సాయం అందించారు. టెక్కలి లో జరిగిన శ్రీ లక్ష్మీ గణపతి యాగానికి రూ.50 వేలు నగదు అందించారు.ఇలా బిగ్ బాస్ షో ద్వారా తనకు వచ్చిన పారితోషకాన్ని పేదలకు, ఆపదలో ఉన్నవారికి పంచి పెడుతూ ఇపుడు శభాష్ అనిపించుకుంటుంది ఈ జంట.

Publisher, Owner And Editor Boddupally Mallaiah 3-62, Yendabetla, Nagarkurnool, Telangan - 509209,
Printer, Gundur Shyam , Shyam Agencies Telkapally(M), Telangana 509385. Published 2-48/1 Near Hanuman Temple, Telkapally(M) Dist.Nagarkurnool, Telangana 509385.
Ph 9441946907, Email : nijamenijayithi@gmail.com Website : nijamenijayithi.com